
తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం





బుధవారం నవంబర్ 05 2025 | సంపుటి :03 | సంచిక :125 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6


Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


# కార్తీక పౌర్ణమి విశిష్టత..

కార్తిక్యాదిషు సంయోగే కృత్తికాది ద్వయం ద్వయమ్

# జ్వాలా తోరణం వెనుక పురాణ గాథలు తెలుసా?

అన్త్యోపాన్త్యౌ ప్చమశ్చ త్రిధా మాసత్రయం స్మృతమ్ (సూర్య సిద్ధాంతం)



'కార్తికంతో సమానమైన మాసం లేదు. విష్ణుదేవుడితో సమానమైన దేవుడు లేడు. గంగతో సమానమైన తీర్థం లేదు' అని పురాణోక్తి. ఆధ్యాత్మిక సాధనకు పేరొందిన కార్తిక మాసం(%ఖుతీత్రఱఎఖి మీఖిఱఎ% 2025).. అత్యంత పవిత్రం, మహిమాన్వితమని భక్తుల విశ్వాసం. ఇది శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసంగా చెబుతారు. పూర్ణిమ తిథి కృత్తికా నక్షత్రంతో కలిసినప్పుడు కార్తిక మాసం అవుతుంది. ఈ ఏడాది నవంబర్ 5 (బుధవారం) కార్తిక పూర్ణిమ. పంచమ వేదాంగమైన ప్రాచీన సూర్య సిద్ధాంత పంచాంగ గణిత రీత్యా పూర్ణిమ నవంబర్ 5, 2025 30 ఘడియల 48 విఘడియలు అనగా బుధవారం సాయంత్రం 6.35 గంటల వరకు ఉంది. ఈ పూర్ణిమ సందర్భంలో చంద్రుడు భూమికి అత్యంత దగ్గరగా ఉంటాడు. చంద్రుడు మనః కారకుడు. చంద్రకిరణాలు అమితంగా భూమిపై, నీటిలో పడటం వల్ల మనసు ప్రశాంతమవుతుంది. ఏడాది మొత్తంలో మనం చేసే స్నానాల్లో 'కార్తిక' స్నానం విశేషమైంది. కార్తిక పౌర్ణమి రోజు ఆచరించాల్సిన విధులు శాస్త్రసమ్మతంగా అత్యంత పుణ్యప్రదమైనవిగా పేర్కొంటారు.

పేజ 2లో ▶

## లాలూ తాతలు దిగొచ్చినా..



ఆ సొమ్ము దోచుకోలేరు: అమిత్ షా

బిహార్‌లో జంగిల్‌రాజ్ (ఆటవిక పాలన) తిరిగి రావద్దంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కేంద్రమంత్రి అమిత్ షా బిహార్ ఓటర్లను కోరారు.

2లో..

## రోడ్డెక్కిన సీఎం.. 'ఎస్ఐఆర్'కు వ్యతిరేకంగా నిరసనలు



2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో రెండు రైళ్లు ఢీ..

## పలువురు మృతి



ఛత్తీస్‌గఢ్‌లో రెండు రైళ్లు ఢీకొన్నాయి. మంగళవారం బిలాస్‌పూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు మృతి చెందినట్లు తెలుస్తోంది .

2లో..

## సీఎం చంద్రబాబుతో భారత హైకమిషనర్ భేటీ



అమరావతి: లండన్ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబుతో భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి భేటీ అయ్యారు. యూకేలోని వివిధ వర్సిటీలు ఏపీతో 4 అంశాల్లో భాగస్వామ్యం ఏర్పాటుపై ఈ సందర్భంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జాయింట్ వెంచర్లు ఏర్పాటు అంశంపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. వర్సిటీలు, విద్యాసంస్థల మధ్య విద్యార్థుల ఎక్స్ఛేంజ్ అంశంపై విక్రమ్ దొరైస్వామితో సీఎం మాట్లాడారు.

# ఏపీలో పెట్టుబడులు పెట్టండి..

## అపరెల్ గ్రూప్‌ను ఆహ్వానించిన మంత్రి నారాయణ



అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం పురపాలకశాఖ మంత్రి నారాయణ దుబాయ్ పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. మంగళవారం ఉదయం అపరెల్ గ్రూప్ చైర్మన్ నీలేష్ వేద్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఫ్యాషన్, ఫుట్‌వేర్ రంగాల్లో అపరెల్ గ్రూప్ 14 దేశాల్లో ప్రసిద్ధి పొందింది. పేజి 2లో

# పెట్టుబడుల విషయంలో పూర్తిగా సహకరిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



- జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం సీఎంతో భేటీ.
- డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీ (%+జజ%) ప్రారంభిస్తున్నట్లు వివరణ.
- జీసీసీ ఏర్పాటుతో రెండేళ్లలో వెయ్యి మందికి ఉపాధి లభిస్తుందని జర్మనీ బృందం వెల్లడి.
- ఇన్నోవేషన్ హబ్‌గా తయారు చేయడానికి సహకరించాలని సీఎం కోరిక.
- జర్మనీ టీచర్లను నియమించి విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించాలని విజ్ఞప్తి.
- పెట్టుబడుల విషయంలో తెలంగాణ.. జర్మనీ భాగస్వామ్యాన్ని

2లో..



# రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం

## తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయం ప్రారంభం

## ఫేక్ వీడియోలు సృష్టిస్తే కేసులు తప్పవన్న అనిత




రైతుల త్యాగంతోనే రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని రాష్ట్ర హోంమంత్రి అనిత అన్నారు. తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తాం. పోలీసులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యమిస్తాం. ప్రతిపక్షాల ఆరోపణలను దీటుగా ఎదుర్కొంటాం. పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులను సహించం. పోలీసులకు నూతన సాంకేతికతను అందిస్తాం. 6100 పోస్టులను భర్తీ చేస్తున్నాం అని అనిత అన్నారు.ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తుళ్లూరు పోలీస్ సభ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని అన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు. రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప విషయమన్నారు. పేజి 2లో

## తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు

2లో..

## సుక్మా అడవుల్లో మావోయిస్టుల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ స్వాధీనం



చర్ల: సుక్మా అడవుల్లో భద్రతా దళాలు చేపట్టిన ఓ ఆపరేషన్‌లో మావోయిస్టుల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకున్నాయి. జిల్లాలోని గోంగూడ – కంచాల అడవుల్లో డీఆర్ జీ(డిస్టిక్ రిజర్వ్ గార్డ్) బలగాలు మంగళవారం కూంబింగ్ చేస్తున్న క్రమంలో మావోయిస్టుల ఆయుధ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని గుర్తించాయి. భద్రతా బలగాలు ఆ ప్రాంతం నుంచి 17 రైఫిల్స్, రాకెట్ లాంచర్లు , ఆయుధాల తయారీ సామగ్రి, పరికరాలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఘటనను ఎస్పీ కిరణ్ చవాన్ ధ్రువీకరించారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చి చక్కటి జీవితాన్ని ప్రారంభించుకోవాలని ఎస్పీ సూచించారు. డీఆర్‌జీ వ్యూహాత్మక ఆపరేషన్‌ను ఆయన అభినందించారు.

## చిన్నారితో అసభ్య ప్రవర్తన..

## హైదరాబాద్‌లో డ్యాన్స్ మాస్టర్ అరెస్టు




2లో..

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం నవంబర్ 05 2025

# సంపాదకీయం

## జొహ్రాన్.. మీరా.. మమ్దానీ.. సంస్కృతీ మథనం

"సంస్కృతి అనే పదాన్ని నేను విన్నప్పుడు నా పిస్టల్‌ను పేల్చటానికి సిద్ధంచేస్తాను" ఒక నాజీ రచయిత రాసిన నాటకంలో ఒక సైనికుడు అన్న మాటలవి. 1930ల నాటి జర్మనీలో నెలకొంటున్న పరిస్థితులను ఆ మాటలు కళ్లకుకడతాయి. సంస్కృతి అంటే సంప్రదాయాలూ, విశ్వాసాలూ అలవాట్లూ, పండుగలూ, నోములూ, ధర్మాధర్మ ఆలోచనలూ, ఇహలోక%-%పరలోక చింతనలుగా ఆ రచయిత భావించలేదు. అసలు అట్లాంటి సంస్కృతితో నాజీలకు ఎలాంటి ఇబ్బందీ లేదు. కానీ 1930ల నాటికి సంస్కృతికి ఆ అర్థం మారింది. పరిధి విస్తృతమైంది. భిన్నభావాలు సంఘర్షించే క్షేత్రంగా, హేతుబద్ధ ఆలోచనలకు వేదికగా, ప్రజాస్వామ్య చింతనకు కేంద్రంగా, సమానత్వ భావనకు స్ఫూర్తినిచ్చే ఇంధనంగా సంస్కృతి ఉండాలనే భావన ఆలోచనాపరుల్లో అప్పటికే బలపడింది. అట్లాంటి సంస్కృతి గురించి మాట్లాడినా, కోరుకున్నా వేళ్లు పిస్టల్ ట్రిగ్గర్ మీదకు వెళ్లే విధంగా నాజీలు పాలించారు. ఇప్పుడు అటువంటి భయానక పరిస్థితుల్లేవు. కానీ వాటి ఛాయలూ, ధోరణులూ చాలా చోట్ల కనపడుతున్నాయి. భావప్రకటనా స్వేచ్ఛకు తిరుగులేదనుకునే అమెరికా కూడా వీటి ప్రభావానికి లోనవుతోంది. విశ్వవిద్యాలయాల్లో భావాలపై నిఘాలు పెరుగుతున్నాయి. సోషల్‌మీడియాలో భిన్నాభిప్రాయాలు ప్రకటించే వారి జాబితాలు తయారవుతున్నాయి. ఇజ్రాయెల్ విమర్శకులకు విద్యాలయాల్లో సీట్లు ఇవ్వకూడదనే ఆదేశాలు వెలువడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేకతను కట్టడిచేయలేని విద్యాసంస్థలకు నిధులు నిలిపేసే చర్యలూ మొదలయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంకాస్త ముందుకు వెళ్లి తనతో తీవ్రంగా విభేదించే వారందరినీ వామపక్షవాద పిచ్చివాళ్లుగా ముద్రవేస్తున్నారు. న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికల్లో డెమొక్రాటిక్ అభ్యర్థిగా పోటీచేస్తున్న భారత సంతతికి చెందిన జొహ్రాన్ మమ్దానీకీ ఈ శాపనార్థాలు తప్పలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో 34 ఏళ్ల జొహ్రాన్ న్యూయార్క్ ఎన్నికల్లో గెలిస్తే అమెరికాలో అదొక మేలిమలుపు అవుతుంది! మరికొన్ని గంటల్లో అక్కడ పోలింగ్ మొదలవుతుంది. ఫలితం ఎలా ఉన్నా జొహ్రాన్ మాత్రం ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా ఎదురొడ్డి నిలబడ్డారు. తమ శ్రమతో, నైపుణ్యంతో, ఆలోచనలతో అమెరికా గడ్డను సుసంపన్నంచేసే వారందరికీ సమానావకాశాలు ఉండాలనీ, సమానహక్కులు దక్కాలనీ, సంపద వికేంద్రీకరణ జరగాలన్న వాదనతో ప్రచారం చేశారు. డెమొక్రాటిక్ సోషలిస్టుగా చెప్పుకొనే జొహ్రాన్ ఎన్నడూ తన భావాలనూ దాచుకోలేదు. బహుశా తల్లిదండ్రుల ప్రభావం జొహ్రాన్ మీద గాఢంగా ఉండివుండొచ్చు.ప్రముఖ దర్శకురాలు మీరానాయర్, ప్రొఫెసర్ మహమూద్ మమ్దానీ.. జొహ్రాన్‌కు తల్లిదండ్రులు. సలాంబాంబే, మిసిసిపి మసాలా, కామసూత్ర, మాన్‌సూన్ వెడ్డింగ్ లాంటి సినిమాలకు మీరా దర్శకత్వం వహించారు. భారతీయ సినిమాకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకుని రావటంలో మీరా పాత్రను విస్మరించలేం. మనల్ని మానవసంబంధాల లోతుల్లోకి తీసుకువెళ్లటమే కాదు.. భిన్న సంస్కృతుల కలయికనూ, దుర్భర పరిస్థితుల్లోనూ మనుషుల్లో తన్నుకుని వచ్చే ఆత్మస్థైర్యాన్నీ, సంప్రదాయ, పాశ్చాత్య ప్రభావాల పరస్పర రాపిడిలో ఎదురయ్యే జీవన సంఘర్షణలనూ మీరానాయర్ అద్భుతంగా చిత్రీకరించారు. మనుషుల జీవితాల్లోని వ్యక్తావ్యక్త అంశాలపై, అనుభూతులపై, ఆకాంక్షలపై, ఆరాటాలపై, అమానవీయాలపై, అసాంఘిక ప్రవృత్తులపై, పథభ్రష్టత్వాలపై ఎంతోకొంత వెలుతురు ప్రసరింపచేసి, మనలో సహానుభూతినీ, సానుభూతినీ, విశాలతనూ, విచారాన్నీ, అంతర్గత మథనాన్నీ పెంచటమే కళ పరమార్థం అనుకుంటే దానికి మీరానాయర్ ఖచ్చితంగా తోడ్పడ్డారు. ఇక మహమూద్ మమ్దానీ అయితే మనం ప్రపంచ రాజకీయాలను చూసే తీరుని మార్చివేయటంలో కీలకపాత్రను పోషించారు. బిన్‌లాడెన్ నేతృత్వంలోని ఇస్లామిక్ తీవ్రవాదులు న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ భవనాలను విమానాలతో ఢీకొట్టించి (11%-09-%2001) వేలమందిని చంపివేసిన తర్వాత.. అమెరికా నుంచి ఆరంభమైన ఉధృత ప్రచారం సంస్కృతులూ, మతాల మధ్య అసంబద్ధ చీలికను తెచ్చింది. ఇస్లాం సంస్కృతిలోనే తీవ్రవాదాన్నీ, నిరంకుశత్వాన్నీ పెంచిపోషించే తత్వం ఉందనీ.. ఆధునిక జీవనాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ పరిరక్షించుకోటానికి ఆ సంస్కృతితో యుద్ధంచేయక తప్పదనే భావాలకు విపరీత ప్రాచుర్యం లభిస్తున్న నేపథ్యంలో మహమూద్ మమ్దానీ 2005లో ప్రభావవంతమైన పుస్తకాన్ని రాశారు. దాని పేరు మంచి ముస్లిం%-%చెడ్డ ముస్లిం (గుడ్ ముస్లిం, బ్యాడ్ ముస్లిం). ఆ పుస్తకం కలగచేసిన ప్రభావం అంతా ఇంతా కాదు. అమెరికా ప్రయోజనాలను సమర్థించే వారిని మంచి ముస్లింలు గానూ, వ్యతిరేకించే వారందరినీ చెడ్డ ముస్లింలు గానూ వర్గీకరించటంలో ఉన్న ప్రమాదాన్ని ఎత్తిచూపటంతోపాటు అసలు ఇస్లామిక్ టెర్రరిజాన్ని పాలుపోసి పెంచింది అమెరికానేనని గట్టి ఆధారాలతో మమ్దానీ విశ్లేషించారు.

మనిషిలోని బలహీనతలను అధిగమించి అధ్యాత్మిక ఔన్నత్యాన్ని సాధించటానికి నిరంతర పోరాటం చేయాలని చెప్పే జిహాద్ మూల భావనను పెద్దఎత్తున రాజకీయాలకు అన్వయించి, రాజకీయ లక్ష్యాల సాధనకు ఉపయోగించటం ప్రచ్ఛన్నయుద్ధకాలంలో (కోల్డ్‌వార్) మొదలైందనీ, అందుకు కావాల్సిన సాధన సంపత్తిని సమకూర్చటంతోపాటు, అవసరమైన ప్రచారమూ అమెరికా సారథ్యంలోనే సాగిందనీ మమ్దానీ వివరించారు. ఏ దేశంలోనైనా ప్రభుత్వానికి కమ్యూనిజం పట్ల ఎంతోకొంత అనుకూలత ఉందన్న నిర్ధారణకు అమెరికాకు వస్తే.. అక్కడ సోవియట్ రష్యా ప్రభావం పెరిగే ప్రమాదం ఉందని అనిపిస్తే మతవాద శక్తులనూ, తెగల మధ్య ఉండే విభేదాలనూ రెచ్చగొట్టటం అనేక సందర్భాల్లో జరిగింది. లక్షల మంది ఆ చర్యలకు బలి అయ్యారు. వియత్నాం యుద్ధంలో (1975) అమెరికా ఓడిపోయిన తర్వాత ఆఫ్రికా, అమెరికా, ఆసియా ఖండాల్లో సాగించిన పరోక్ష యుద్ధాల్లో మతాన్నీ, తెగలనూ ఉసిగొల్పటం ఒక విధానంగా సాగింది. ఇరాన్‌లో 1953లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని సీఐఏ కూలగొట్టింది. ఈజిప్టు, సిరియా, ఇరాక్, అల్జీరియాల్లో లౌకిక, జాతీయవాద, సోషలిస్టు శక్తులు 1950%-%60ల్లో బలంగా ఉండేవి. వాటిని బలహీనపర్చటానికి ఇస్లామిక్ ఛాందస వర్గాలకు చేదోడుగా నిలిచింది. 1979లో ఇరాన్‌లో వచ్చిన విప్లవంతో నిర్వాసితపోయిన అమెరికా షియాల నుంచి సున్నీలకు ప్రమాదం ఉందనే ప్రచారాన్ని చాపకింద నీరులా వ్యాపింపచేసింది. నియంతృత్వ, వంశపారంపర్య ప్రభుత్వాలున్న సున్నీ దేశాల్తో ఇరాన్ విప్లవాన్ని బూచీగా చూపించి మతశక్తులు బలోపేతం కావటానికి తోడ్పడింది. ఇక ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యా సేనల ప్రవేశంతో ఇస్లాం ప్రమాదంలో పడిందన్న నినాదంతో 'పవిత్రయుద్ధం' కోసమంటూ 40 ముస్లిందేశాల నుంచి దాదాపుగా లక్షమందికి పైగా ముజాహిదీన్లను సమీకరించింది. వందల సంఖ్యలో మదర్సాలు ఏర్పాటు చేసింది. ప్రజాస్వామ్య స్థాపన నినాదంతో, బహుళపార్టీ రాజకీయ వ్యవస్థ ఏర్పాటు లక్ష్యంతో జనాలను సమీకరించటం అమెరికా ఇష్టంలేదు. అలాంటి భావజాలం బలపడితే ముస్లిందేశాల్లో తిరుగుబాట్లు వస్తాయి. ప్రజాప్రాతినిధ్యంలేని సర్కార్లు కూలిపోతాయి. అమెరికా ఆధిపత్యానికి సవాళ్లు ఎదురవుతాయి. అందుకే తన రాజకీయ లక్ష్యాల కోసం మతశక్తులనూ సంకుచిత ప్రయోజనాలను కాంక్షించే తెగలనూ ప్రోత్సహించింది. మత్తుపదార్థాల కార్యకలాపాలను ఏర్పరిచి టెర్రరిస్టు కార్యకలాపాల కోసం సీఐఏ నిధులు ఎలా సమీకరించిందన్న సమాచారాన్ని కూడా మమ్దానీ ఉదాహరణలతో పేర్కొన్నారు. 1985లో ముజాహిదీన్‌లలో కొందరిని ఏకంగా శ్వేతసౌధానికి ఆహ్వానించారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్‌రీగన్ చేసిన వ్యాఖ్యలను చూస్తే ముజాహిదీన్ల పట్ల అమెరికా అభిప్రాయం ఎలా ఉండేదో స్పష్టంగా తెలుస్తుంది. అమెరికా రాజ్యాంగ స్థాపక పితామహులకు ఉన్న నైతిక ఔన్నత్యం ముజాహిదీన్లకు ఉందని రీగన్ వ్యాఖ్యానించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యా వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించటానికి మొదట సౌదీ పాలక కుటుంబానికి సన్నిహితుడైన బిన్‌లాడెన్‌ను ఆఫ్ఘన్ పోరాటానికి ఎంపిక చేశారు. మరోవైపు ముజాహిదీన్ శిక్షణ కేంద్రంగా మారిన పాకిస్తాన్‌లో ఐఎస్ఐ ఆధిపత్యం ప్రభుత్వంపై పెరిగిపోయింది. మతశక్తుల పట్టు పాక్ సమాజంపై ఎక్కువైంది. ఆఫ్ఘనిస్తాన్‌లో విజయం సాధించిన ముజాహిదీన్ కశ్మీర్‌లో కూడా దాన్ని పునరావృతం చేయగలమన్న భరోసాతో అక్కడా కార్యకలాపాలను మొదలుపెట్టారు. 40దేశాల నుంచి ఆఫ్ఘాన్‌కు వచ్చిన ముజాహిదీన్ తిరిగి తమ దేశాలకు వెళ్లి అలజడులను ఆరంభించారు. ఆయుధాలను ఇచ్చి, సంకుచితత్వంలో తర్ఫీదునిచ్చి, పవిత్రయుద్ధాలకు డాలర్లను పంచి.. ఆ తర్వాత అమెరికా చేతులు దులుపుకున్నా తీవ్రవాదం హఠాత్తుగా మాయమైపోలేదు. 1990ల తర్వాత జరిగిన పరిణామాలన్నీ దాన్నే చాటిచెబుతున్నాయి. తాను సృష్టించిన శక్తులే తనపైన విరుచుకుపడే పరిస్థితి అమెరికాకు వచ్చింది. విధ్వంసక శక్తిగా లాడెన్ మారటం అందుకు నిదర్శనం. ఇస్లాంపేరిట మతతత్వాన్ని నరనరాన ఎక్కించటం వెనుక రాజకీయం ఉంది. ఆధిపత్యాన్ని నిలుపుకోవాలన్న వ్యూహం ఉంది. ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టటం వెనుకా, లౌకిక లక్ష్యాలున్న రాజకీయ పార్టీలను బలహీనపరచటం వెనుకా సుదీర్ఘ చరిత్ర ఉంది. అందుకే రాజకీయ ప్రమేయాల ప్రసక్తి లేకుండా ఒక మతమంతా, ఒక సంస్కృతి అంతా నిరంకుశత్వానికి అనుకూలమనీ, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమనీ, ఆధునిక జీవనానికి అడ్డంకి అనీ సూత్రీకరణలు చేయటం సరైనది కాదు. సంస్కృతుల మధ్య సంఘర్షణగా రాజకీయాలనూ, రాజ్యవ్యవస్థలనూ చూడటం అవివేకం అవుతుంది. సంస్కృతిని జడపదార్థంగా పరిగణించటం, అవసరాలకు అనుగుణంగా మారలేని అశక్తతలో ఒక మతం కూరుకుపోయిందని భావించటమూ మనుషుల మధ్యా, సమూహాల మధ్యా పూడ్చలేని అగాధాన్ని సృష్టిస్తుంది. అదే ఈనాటి అసలైన ముప్పు. 2005లో మమ్దానీ చేసిన హెచ్చరిక ఈనాటి భారతావనికి నూటికి నూరుపాళ్లూ వర్తించే విధంగా మన రాజకీయాలు మారిపోతున్నాయి. ఇక్కడా సంస్కృతుల మధ్య అగాధాల సృష్టికి ప్రయత్నాలు తీవ్రంగా సాగుతున్నాయి. సంస్కృతుల మధ్య విభజన రేఖలను పెంచటం కొందరికి పనిగా మారింది. ఘాతుకాలకు పాల్పడినవారు, విష భావజాలాలను సృష్టించినవారు చరిత్రను వివాదం చేయాలని అనుకుంటారు. భవిష్యత్తులో ఇవి జరగకూడదని కోరుకునే వారే చరిత్రను నిరంతరం గుర్తు చేసుకుంటూ మానవీయ సమాజం కోసం తపనపడుతుంటారు. అమెరికా పాలకులు అమెరికా చేసిన గతంలోని పాపాలకు ప్రాయశ్చిత్తం లేకుండా వ్యవహరిస్తున్నారన్నదే మమ్దానీ ఆవేదన!

# లాలూ తాతలు దిగొచ్చినా..

మొదటి పేజీ తరువాయి

బిహార్‌లో జంగిల్‌రాజ్ (ఆటవిక పాలన) తిరిగి రావద్దంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కేంద్రమంత్రి అమిత్ షా బిహార్ ఓటర్లను కోరారు. దర్భాంగాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ.. ఇటీవల బిహార్ ప్రభుత్వం మహిళల ఖాతాల్లో జమ చేసిన రూ.10వేలను ఉపసంహరించుకోవాలని ఆర్జేడీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని తప్పుబట్టారు. ఆ సొమ్మును ఆర్జేడీ నేతలు దోచుకోవాలని చూస్తున్నారంటూ ధ్వజమెత్తారు. లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్మును దోచుకోలేరన్నారు.బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మోదీ-నీతీశ్ అభివృద్ధి మోడల్‌కు, ఆర్జేడీ, జంగిల్‌రాజ్‌కు మధ్య పోటీ జరుగుతోందని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం బిహార్‌ను సమగ్ర అభివృద్ధి వైపు నడిపిస్తుందన్నారు. బిహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే 'మిథిలాంచల్'కు సాగునీరు అందించడానికి, ఆ ప్రాంతంలో వరదలను అరికట్టడానికి, కోషి నది నీటిని ఉపయోగించుకోవడానికి మొత్తం రూ.26,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్నారు.

అధికారంలోకి వస్తే.. మహిళల ఖాతాల్లోకి రూ.30వేలు: తేజస్వీ యాదవ్

ఎన్డీఏతోనే బిహార్ అభివృద్ధి.. రాజ్‌నాథ్ సింగ్

ఎన్డీఏ ప్రభుత్వ పాలనలోనే బిహార్ అభివృద్ధి బాటలో నడుస్తుందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వైశాలి జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఆర్జేడీ నేతలు తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి కావాల్సిన డబ్బు వారికి ఎక్కడినుంచి వస్తుందని ప్రశ్నించారు. యూపీఏ పాలనలో, కేంద్రం బిహార్‌కు రూ.2 లక్షల కోట్లు మాత్రమే ఇచ్చిందని.. ఎన్డీఏ పాలనలో మోదీ ప్రభుత్వం పదేళ్లలో రూ.15 లక్షల కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడం గురించి ఎన్డీఏ మాత్రమే ఆలోచించగలదని ఆర్జేడీ కాదని విమర్శించారు.

# రోడ్డెక్కిన సీఎం..

## 'ఎస్ఐఆర్'కు వ్యతిరేకంగా నిరసనలు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ ఆందోళనకు ముఖ్యమంత్రి మమతాబెనర్జీ నాయకత్వం వహించారు. మంగళవారం కోల్‌కతా వీధుల్లో నిర్వహించిన భారీ ర్యాలీని ముందుండి నడిపించారు. ఈ సమగ్ర సవరణ భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం కుమ్మక్కై నిర్వహిస్తోన్న నిశ్శబ్ద రిగ్గింగ్ అని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది.

బెనర్జీతో పాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొన్నారు. మొత్తం 3.8 కిలోమీటర్ల మేర ఈ మార్చ్ కొనసాగింది. దాంతో ఆ దారులన్నీ తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలతో నిండిపోయాయి. అయితే ఈ నిరసనలపై భాజపా తీవ్రంగా మండిపడింది. భారత రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా టీఎంసీ వ్యవహరిస్తోందని విమర్శించారు. "మమతా బెనర్జీ దీనిలో లోపాలను ఎత్తి చూపాలనుకుంటే.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలి" అని వ్యాఖ్యలు చేశారు.

లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్ము దోచుకోలేరు: అమిత్ షా

రెండో దశలో 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను చేపట్టనున్నట్లు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది సంగతి తెలిసిందే . "అండమాన్ నికోబార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, యూపీ, పశ్చిమబెంగాల్లో జరగనున్న రెండో దశలో 51 కోట్లమంది ఓటర్లు భాగం కానున్నారు" అని తెలిపింది. ఈసీ ప్రకటించినట్టుగా ఈ రోజు (నవంబర్ 4) నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే బిహార్‌లో ఎస్ఐఆర్ పూర్తయిన సంగతి తెలిసిందే. ఎన్డీయే పార్టీలు మినహా ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్‌ను విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.

# ఛత్తీస్‌గఢ్‌లో రెండు రైళ్లు ఢీ..

# పలువురు మృతి

మొదటి పేజీ తరువాయి

సాయంత్రం నాలుగు గంటల సమయంలో లాల్‌ఖదాన్ ప్రాంతంలో మెము ప్యాసింజర్-గూడ్స్ రైళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దాంతో పలు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంతో బిలాస్‌పుర్-హావ్‌డా లైన్ మార్గంలో రైళ్లరాకపోకలకు పూర్తి అంతరాయం ఏర్పడింది. దాంతో పలు సర్వీసులను రద్దు చేశారు. మరికొన్నింటిని దారిమళ్లించారు. ఈ ఘటన వల్ల ఆ మార్గంలో ఎలక్ట్రిక్ వైర్లు, సిగ్నల్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయచర్యలు చేపట్టారు. వైద్య సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకున్నారు. దెబ్బతిన్న కోచ్‌లను పట్టాల నుంచి తొలగిస్తున్నారు

# పెట్టుబడుల విషయంలో పూర్తిగా సహకరిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం మంగళవారం సీఎంతో భేటీ అయ్యింది. రాష్ట్రంలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ డేటా సెంటర్లు, వాటి విస్తరణపై చర్చించింది. ఈ సమావేశానికి ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్, ఇన్‌ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ హాజరయ్యారు.మరోవైపు జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం కూడా సీఎంతో భేటీ అయ్యింది. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభిస్తున్నట్లు సీఎంకు వివరించింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేస్తున్నారు. నగరంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి మైకేల్ బృందాన్ని కోరారు. జీసీసీ ఏర్పాటుతో రెండేళ్లలో వెయ్యి మందికి ఉపాధి లభిస్తుందని జర్మనీ బృందం వెల్లడించింది. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా తయారు చేసేందుకు సహకరించాలని సీఎం కోరారు. జర్మనీ టీచర్లను నియమించి విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించాలని విజ్ఞప్తి చేశారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ.. జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందన్నారు.

# ఏపీలో పెట్టుబడులు పెట్టండి..

మొదటి పేజీ తరువాయి

ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా అపరెల్ గ్రూప్ ప్రతినిధులను మంత్రి నారాయణ ఆహ్వానించారు. ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ చైర్మన్ రమేష్ రామకృష్ణన్‌తోనూ నారాయణ భేటీ అయ్యారు.షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగంలో ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ దుబాయ్ కేంద్రంగా అనేక దేశాల్లో వ్యాపారాలు నిర్వహిస్తుంది. రాష్ట్రంలో లాజిస్టిక్స్ రంగం అభివృద్ధికి సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను వివరించారు. ఏపీని లాజిస్టిక్ హబ్‌గా మార్చేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని ఆయా కంపెనీలకు మంత్రి ఆహ్వానం పలికారు.

# కార్తిక పౌర్ణమి విశిష్టత..

మొదటి పేజీ తరువాయి

**శ్లో కార్తిక్యాం కృత్తికా యోగేయః**

కుర్యాత్స్వామి దర్శనం సప్తజన్మ భవేద్విప్రో ధనాఢ్యో వేదపారగః?

కార్తిక పౌర్ణమి రోజున కృత్తికా నక్షత్రం యోగం ఏర్పడినప్పుడు దైవదర్శనం, దీపదానం, స్నానం, జపం చేసినవారు మహత్తరమైన పుణ్యఫలాలను పొందుతారు. ఈ పౌర్ణమి రోజున గంగ, గోదావరి, కృష్ణా, తుంగభద్ర వంటి పవిత్ర నదులలో లేదా సమీపంలోని ఏదైనా తీర్థంలో స్నానమాచరించడం మహాపుణ్యం. నదీ స్నానం సాధ్యం కాని వారు ఇంట్లోనే గంగాజలం కలిపిన నీటితో స్నానం చేయవచ్చు. సాయంత్రం ఆకాశదీపం వెలిగించడం ప్రత్యేకమైన ఆచారం. ఈ రోజున సాలగ్రామదానం, ఉసిరికాయల దానం చేయడం పరమ పవిత్రమైనదిగా శాస్త్రాలు వర్ణిస్తాయి. అలాగే, దేవాలయం, ఇంటిలోని తులసి కోట వద్ద దీపాలను వెలిగించడం శ్రేయస్కరం. సంవత్సరంలోని 365 రోజులకు ప్రతీకగా 365 వత్తులతో దీపం వెలిగించడం ఒక విశిష్ట సంప్రదాయం.

"కార్తికేతు కృతా దీక్షా నృణాం జన్మవిమోచనీ" అనే శాస్త్రవచనం ప్రకారం కార్తిక మాసంలో దీక్ష స్వీకరించడం జన్మబంధనాల నుంచి విముక్తిని కల్పిస్తుంది. కార్తిక పౌర్ణమి రాత్రి వెన్నెల కాంతిలో పరమాన్నం వండుకొని భుజించడం కూడా ఆచారంగా ఉంది. కార్తిక పౌర్ణమి రోజున శత్రువులపై విజయం కోసం దేవసేనాని అయిన కార్తికేయ స్మరణ చేయాలి. చంద్రోదయం జరిగేటప్పుడు కార్తికేయుణ్ని రక్షించిన ఆరు కృత్తికలను అగ్నిరూపంలో ఆరాధించాలి. కార్తిక మాసం, శివకేశవులకు అత్యంత ప్రీతికరమైనది. ఈ మాసంలో శ్రీమహా విష్ణువు యోగ నిద్ర నుంచి కార్తిక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడని పురాణం వచనం.

ఈ మాసంలో ఆకాశం నక్షత్రాలతో కళకళలాడుతున్న పౌర్ణమి రోజుకు అపారమైన మహిమ ఉంది. కాశీలో ఈ రోజును "దేవ దీపావళి"గా అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఆ రాత్రి గంగా తీరమంతా వేలాది దీప కాంతులతో సుందర మనోహరంగా ఉంటుంది. దేవతలే భూమిపైకి వచ్చి దీపారాధన చేస్తారని ఇక్కడ విశ్వాసం. పంచభూత లింగాల్లో ప్రసిద్ధ దేవాలయమైన అరుణాచలంలో ఈ రోజు 'కృత్తిక దీపాన్ని' వెలిగిస్తారు. దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠంలో కార్తికపూర్ణిమ రోజున లక్ష దీపోత్సవాన్ని అత్యంత వైభవంగా జరుపుతారు . అలాగే జగద్గురువులు ప్రత్యేకంగా కార్తిక శుద్ధ ఏకాదశి నుంచి కార్తిక పూర్ణిమ వరకు తుంగా హారతిని ఇస్తారు.

**జ్వాలాతోరణం వెనుక గాథలు తెలుసా?**

జ్వాలాతోరణం: ఈ రోజు చేసే స్నాన, దాన, దీప దానములతో పాటు కేవలం చూసినంత మాత్రంగానే అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే ఉత్సవం 'జ్వాలాతోరణం'. కార్తిక పౌర్ణమి సాయంత్రం వేళ ప్రతి శివాలయంలో ఆలయ ప్రాంగణంలో ఈ ప్రత్యేకమైన వేడుక జరుగుతుంది. ఆలయానికి ఎదురుగా రెండు ఎత్తైన కర్రలను నాటి.. వాటిని కలుపుతూ అడ్డంగా మరో కర్రను కడతారు. ఆ అడ్డ కర్రకు ఎండుగడ్డిని చుట్టి, నిప్పుతో వెలిగిస్తారు. ఇది జ్వాలలతో మండుతున్న తోరణ శివలింగంగా దర్శనమిస్తుంది. ఈ పవిత్రమైన తోరణం కింద నుంచి పల్లకిలో శివపార్వతులను దాటిస్తారు. ఆ తరువాత, భక్తులు కూడా ఈ జ్వాలాతోరణం కింది నుంచి దాటుతూ తమ జీవితాల్లోని సకల దోషాలు, పాపాలు తొలగిపోవాలని ప్రార్థిస్తారు.

జ్వాలాతోరణం వెనక రెండు ముఖ్యమైన పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి.

1. త్రిపురాసుర సంహారం : పూర్వం త్రిపురాసురులు అనే ముగ్గురు రాక్షసులను పరమశివుడు సంహరించిన రోజు ఇదే. అందుకే ఈ పౌర్ణమికి త్రిపుర పౌర్ణమి అని కూడా పేరు. దుష్టులను సంహరించి కైలాసానికి చేరిన తన భర్తకు ఎక్కడ దృష్టి దోషం (దిష్టి) తగులుతుందో అని భావించిన జగన్మాత పార్వతీదేవి, ఆ దోష పరిహారం కోసం ఈ జ్వాలాతోరణాన్ని ఏర్పాటు చేసినట్లు పురాణం చెబుతోంది. త్రిపురాసురుడనే రాక్షసుణ్ణి శివుడు సంహరించినందుకు ఆ విజయ చిహ్నంగా 'తులసిచెట్టు' వద్ద 365 వత్తుల దీపాన్ని వెలిగిస్తారు.

2. శివుడు హాలాహలాన్ని తాగటం: క్షీరసముద్రాన్ని చిలికినప్పుడు లోకాన్ని నాశనం చేయగల భయంకరమైన హాలాహలం (కాలకూట విషం) ఉద్భవించింది. దేవతలు, రాక్షసులు భయంతో పరుగుపరుగున పరమశివుడిని ఆశ్రయించారు. లోక కల్యాణం కోసం పరమశివుడు ఆ విషాన్ని స్వీకరించి, మింగకుండా తన కంఠంలోనే ఉంచుకున్నాడు. అప్పటి నుంచి ఆయన గరళ కంఠుడు (నీలకంఠుడు) అయ్యాడు. ఈ మహత్తర ఘట్టం జరిగిన తరవాత పరమశివునితో పాటు పార్వతీదేవి కుటుంబ సమేతంగా మూడుసార్లు జ్వాలాతోరణం దాటినట్లు చెబుతారు. ఈ తోరణంలో కాలి మిగిలిన గడ్డిని పశువుల ఆహారంలోనూ, ధాన్యం నిల్వ ఉంచే ప్రదేశంలోనూ ఉంచడం వల్ల పశువృద్ధి, ధాన్యవృద్ధి జరుగుతాయని విశ్వాసం.

3. నరక ద్వారం నుంచి విముక్తి: జ్వాలాతోరణం దర్శనం, దాని క్రింద నుంచి దాటడం వల్ల సర్వపాపాలు హరించి, ఆరోగ్యం చేకూరి, అపమృత్యువు నివారింపబడుతుందని శాస్త్రం వివరిస్తుంది. ముఖ్యంగా, దీని కిందనుంచి వెళ్లడం వల్ల నరకద్వార ప్రవేశం తొలగుతుందని పురాణాలు పేర్కొంటున్నాయి.

దీపదానం : కార్తిక పూర్ణిమ రోజు ఉపవాసం ఉండటం, ఆలయంలో లేదా ఇంటి వద్ద దీపాన్ని వెలిగించడం విశేష ఫలాన్ని ఇస్తుంది. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఒక్క దీపమైనా వెలిగించి, ఈ కింది శ్లోకాన్ని పఠించాలి.

**కీటాః పతంగాః మశకాశ్చ వృక్షాః**
**జలే స్థలే యే నివసంతి జీవాః**
**దృష్ట్వా ప్రదీపం న హి జన్మభాగినః**
**భవంతి త్వం శ్వపచాహి విప్రాః**

ఈ దీపం వెలిగించిన ప్రభావంతో కీటకాలు, పక్షులు, దోమలు, చెట్లు, మొక్కలు, జలచరాలు, ఉభయచరాలు.. ఇలా అవి ఏ రూపంలో ఉన్నా ఆ రూపాల్లోనే అవి మోక్షం పొందాలని, వాటికి మరుజన్మ ఉండకూడదని ప్రార్థన. మనుషులుగా మనకు వేదం చెప్పిన మార్గంలో జ్ఞానం పొంది మోక్షం సాధించే అవకాశం ఉంది. కానీ, మిగతా జీవరాశులకు ఆ అవకాశం లేదు. ప్రకృతిలో మనకు ఉపకారం చేస్తున్న ఆ జీవులకు ప్రత్యుపకారం చేయడమే మన ధర్మం. అందుకే, వాటికి మోక్షం సిద్ధించాలని కోరుతూ దీపం వెలిగించి ఈ స్తోత్రాన్ని పఠించాలి. కార్తిక పౌర్ణమి మనకు బోధించే మూలసారం ఒక్కటే.. 'ప్రకాశమే జీవితం, అజ్ఞానమే చీకటి'. దీపం వెలిగించడం కేవలం ఒక పూజా విధి కాదుబీ అది మనలోని అహంకారం, ద్వేషం, అసూయ అనే అంధకారాన్ని తొలగించి.. ప్రేమ, జ్ఞానం, సద్గుణాలనే వెలుగును ప్రపంచమంతటా వ్యాపింపజేయాలని ఉపదేశించే ఒక మహత్తర ఆధ్యాత్మిక సందేశం.

# తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. సంక్షేమశాఖ ప్రత్యేక సీఎస్ ఛైర్మన్‌గా, ప్రొఫెసర్ కోదండరాం, కంచ ఐలయ్య, ఆర్థిక, విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమశాఖల కార్యదర్శులు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌తో పాటు ఉన్నత విద్యాసంస్థల నుంచి ముగ్గురు ప్రతినిధులను కమిటీలో సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. ఫీజు రీయింబర్స్ మెంట్ పాలసీపై కమిటీ.. ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను కమిటీ పరిశీలించనుంది. 3 నెలల్లో కమిటీ నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం జీవోలో పేర్కొంది. విద్యా సంస్థలు పేర్కొన్న సూచనలపై కూడా కమిటీ అధ్యయనం చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. గత నెల 28న ఇచ్చిన జీవోను ప్రభుత్వం తాజాగా బయటపెట్టింది.

# రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హోంమంత్రి అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ లారీపై రాళ్లు వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం నవంబర్ 05 2025

# మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

- పద్మజారాణి డి ఆర్ ఓ.
- కమిటీలు నామమాత్రం గా కాకుండా బాధ్యతగా పనిచేయాలి.




**సంగారెడ్డి జిల్లా నవంబర్ 4 తెలుగు వెలుగు ప్రతినిధి** జిల్లాలో మత్తు పదార్థాల రవాణా, వినియోగం నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన మత్తు పదార్థాల నియంత్రణ చర్యల సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రఘునందన్, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఆరోగ్య, విద్య, పోలీసు, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు, అలాగే కళాశాలలు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, వినియోగం పరిస్థితులు, వాటి ప్రభావం, నియంత్రణ చర్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూమాదకద్రవ్యాల రవాణా, వినియోగం పెను సవాలుగా మారిందని అన్నారు . కమిటీలు నామమాత్రం గా కాకుండా బాధ్యతగా పనిచేయాలని అన్నారు .యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు రవాణా, వినియోగం జరుగకుండా అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. యువతలో డ్రగ్ వ్యసనం పెరగకుండా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యసన నిర్మూలన కోసంతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టిగా పనిచేయాలని సూచించారుఎక్సైజ్ శాఖతో పాటు ఆరోగ్య శాఖ సంయుక్తంగా కౌన్సెలింగ్ సెంటర్లు, రీహాబిలిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, పోలీసు విభాగం అనుమానాస్పద ప్రాంతాల్లో నిఘా పెంచాలని ఆదేశించారు.సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతోపని చేయాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయడమే కాకుండా, అవి సమర్థవంతంగా పని చేసేలా చూడాలన్నారు. సమావేశంలో డి ఈ ఓ వెంకటేశ్వర్లు , ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# మాధవానంద స్వామి ఆశ్రమానికి ఏర్పాటు పనులు వేగవంతం చేయండి





**సంగారెడ్డి నవంబర్ 4 తెలుగు వెలుగు ప్రతినిధి** రామ్ మందిర్లో మాధవనంద స్వామి భక్తుల తో సత్సంగ్ చేసేందుకు ,భక్తులను కలిసేందుకు వీలుగాతగిన ఏర్పాట్లు చేయాలని రామ్ నగర్ భజన మండలి కి సూచించిన జగ్గారెడ్డి రామ్ మందిర్ ఆలయం లో ఆశ్రమం నీటి అవసరాలు తీర్చేలా తక్షణమే బోర్ వేయించి నీటి ట్యాంక్ ఏర్పాటు చేయాలని సూచన మాదవానంద స్వామి తో కల్సి రామ్ మందిర్ లో ఆశ్రమ పరిసరాలను పరిశీలించి భజన మండలి సభ్యులకు సూచనలు చేసిన జగ్గారెడ్డి ఆశ్రమం లో నిర్వహించే పూజ కార్యక్రమాలకు అనుకూలంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచన

# యువత ఉద్యోగం కోసం కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి: చంద్రశేఖర్,అదనపు కలెక్టర్.







- కలెక్టరేట్లో ఘనంగా యువజన ఉత్సవాలు.

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 4 తెలుగు వెలుగు ప్రతినిధి** విద్యార్థులు, యువత మంచి ఉద్యోగాలు సాధించాలన్న ఏకైక లక్ష్యంతోపని చేస్తున్నారని శ్రమిస్తున్నారని ఉద్యోగాల సాధనకు కాదు ఉద్యోగాల కల్పన కోసం శ్రమించాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా యువజన సంక్షేమ క్రీడల శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్లో జరిగిన జిల్లా యువజన ఉత్సవాలు, సైన్స్ ఫెయిర్ - 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వామి వివేకానంద స్ఫూర్తి ని భవిష్యత్తు తరాలకు అందజేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు, యువత సంక్షేమం కోసం అనేక రకాల కార్యక్రమాలుచేపట్టిందన్నారు. విద్యార్థులు,యువత లో చైతన్యం నింపేందుకు కోసం యువజన ఉత్సవాలలో భాగంయువజన ఉత్సవాలలో భాగంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులోభాగంగా విద్యార్థులకు వ్యాసరచన, కవిత పోటీలు నిర్వహించడం ఇట్టి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కవిత్వానికి, నాట్యానికి కలలకు మనిషిని కదిలించే శక్తి ఉంటుందన్నారు. యువజనోత్సవాల్లో భాగంగా వివిధ కళా పోటీలతోపాటు సైన్స్ ఫెయిర్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి ఉన్నత స్థాయికి ఎదిగేలా చేయడం కోసం ప్రభుత్వం యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి మొహమ్మద్ ఖాసిం, రాష్ట్ర యువజన సంఘాల నాయకుడు కూన వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావునియోజకవర్గ నేతలతో కలిసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పరామర్శించారు...

**సంగారెడ్డి నవంబర్ 4 తెలుగు వెలుగు ప్రతినిధి** బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుని మంగళవారం సంగారెడ్డి నియోజకవర్గ నేతలతో కలిసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పరామర్శించారు..హరీష్ రావుతండ్రి సత్యనారాయణ మరణించడంతో సానుభూతి తెలిపారు.హైదరాబాద్ కోక పేటలోని హరీష్ రావు నివాసంలో సత్యనారాయణ చిత్రపటానికి నియోజకవర్గ నేతలతో కలిసి చింత సాయినాథ్ పూలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు





# ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహకి తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు.



**సంగారెడ్డి జిల్లా నవంబర్ 4 తెలుగు వెలుగు ప్రతినిధి** అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐజాక్, జనరల్ సెక్రటరీ అజయ్ నేతృత్వంలోని జూనియర్ డాక్టర్ల బృందం, మంగళవారం మంత్రిని ఆయన నివాసంలో కలిశారు

మెడికల్ పీజీ మేనేజ్‌మెంట్ కోటాలో 85 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని జూడాలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.తమ దశాబ్దకాల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ధన్యవాదాలు తెలిపారు.ఈ నిర్ణయంతో స్థానిక డాక్టర్లకు పీజీ సీట్లు పొందే అవకాశాలు పెరుగుతాయని, తద్వారా రాష్ట్రంలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగుతుందని జూడాలు తెలిపారు.

రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల బలోపేతానికి, నాణ్యమైన మెడికల్ విద్యను అందించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జూడాలు అభినందించారు.

ఇటీవలే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ సీట్లు పెంచడం, టీచింగ్ ఫాకల్టీ నియామకం, జూనియర్ డాక్టర్లు - సీనియర్ రెసిడెంట్లకు స్టైఫండ్ 15 శాతం పెంచిన విషయాలను జూడాలు గుర్తు చేశారు.ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కాలేజీల్లో సౌకర్యాలు పెరిగాయని, దీంతో ఇటీవల జరిగిన అసెస్‌మెంట్‌లో ఒక్క సీటును కూడా నేషనల్ మెడికల్ కమిషన్ తగ్గించలేదని జూడాలు గుర్తు చేశారు.కాలేజీల అభివృద్ధితో పీజీ, యూజీ సీట్లు అదనంగా వచ్చాయని.. దీంతో తమకు అవకాశాలు పెరిగాయని డాక్టర్లు వివరించారు.

ప్రభుత్వ హాస్పిటళ్లలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని జూడాలు తెలిపారు.

# (బ్యాంకు ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులతో ప్రత్యేక లోక్ అదాలత్ కొరకు సమన్వయ సమావేశం)

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 4 తెలుగు వెలుగు ప్రతినిధి** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.జి. భవానీ చంద్ర అధ్యక్షతన ఈ రోజు జిల్లా కోర్టు సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య అద్వ్యరంలో బ్యాంకుబీ ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులతో ఈ నెల 15 వ తేదీన నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.జి. భవానీచంద్ర మాట్లాడుతూ వచ్చే నెల 15 వ తేదీన నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ నందు మోటార్ వెహికల్ అక్సిడెంట్ కేసులుబీ బ్యాంకు మొండి బకాయిలు చిట్ ఫండ్ %జూ% కేసులు రాజీపడే అన్ని కేసులను త్వరితంగా పరిష్కారం అయ్యే విదంగా కేసులను ఎక్కువ సంఖ్యలో కేసులు పరిస్కరించేలా కృషి -చేయాలనీ కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా చూడాలని తెలిపారు.ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.జి. భవానీ చంద్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య ,లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ రావు, బ్యాంకు, ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులు క్లైమేట్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు..

# అధికలోడ్ తో ప్రమాదకరంగా వెళ్తున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకోవాలి



**సంగారెడ్డి నవంబర్ 4 తెలుగు వెలుగు ప్రతినిధి**

దుమ్ము ధూళితో నిత్యం ప్రమాదాలే
ప్రమాదాలు జరిగితేనే అధికారులు మేల్కొంటారా?
సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

రవాణా శాఖ సూపరిండెంట్కు సీపీఎం ప్రతినిధి బృందం వినతిపత్రంసంగారెడ్డి జిల్లాలో అధిక లోడ్ తో వెళ్తున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, దుమ్ము ధూళితో నిత్యం ప్రమాదాలే జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈరోజు కందిలోనిఆర్టీఏకార్యాలయంలో సూపరిండెంట్ శ్రీకాంత్ కు సీపీఎం ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ జిల్లాలో 131 క్వారీలు, 178 క్రషర్ల ద్వారా వేలాది వాహనాల ద్వారా రోజుకు హైదరాబాద్ పాటు వివిధ ప్రాంతాలకు కంకర, రాతిపొడి, చిప్స్ తరలిస్తున్నారన్నారు. నిబంధనలకు విరద్దంగా భారీ వాహణాల్లో తరలించడం వల్ల జిల్లాలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అనేక రోడ్లుపాడవుతున్నాయి, దుమ్మిదూలీతో ప్రజల అనారోగ్యాలు పాడవుతున్నాయన్నారు. లక్దారంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు నిత్యం ఏ ప్రమాదం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ ప్రణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నారన్నారు. విచ్చలవిడిగా తిరుగుతున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకుని, ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రమాదాలు జరిగితేనే అధికారులు హడావిడి కాకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కృష్ణ, నాయకులు బాగారెడ్డి, లక్ష్మణ్, లక్దారం రైతులు బి. ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# శంకర్పల్లి నారాయణ హై స్కూల్ లో ఘనంగా క్రీడా మహోత్సవాలు

**తెలుగు వెలుగు నవంబర్ 4**
చదువులోనే కాదు క్రీడల్లో ను మాకు మేమే సాటి మాకు లేరు ఎవరు పోటీ అనే విధంగా క్రీడలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్ఐలు శ్రీశైలం దేవేందర్ PACS చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి వచ్చి విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచి శారీరక వ్యాయామానికి క్రీడలు ఎంతో అవసరమని తెలియజెప్పి విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు ఇట్టి కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి ఏజీఎం వల్లి కుమార్ కోఆర్డినేటర్స్ కనకరాజు అనూష వనిత
ప్రిన్సిపల్స్ దివ్య లక్ష్మణ్ తెరిసా స్వర్ణ రాణి అలాగే డిన్స్ వైస్ ప్రిన్సిపల్ ఏవోస్ మొదలైన వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కిన్నెరసాని గురుకుల పాఠశాల విద్యార్థి




**తెలుగు వెలుగు పాల్వంచ, నవంబర్ 4:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ సెలక్షన్ పోటీలలో కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల లో 10 వ తరగతి చదువుచున్న విద్యార్థి కే. హర్షిత్ తన ప్రతిభను చాటి అండర్%-%17 వయో విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి తిరుపతి, పి.ఇ.టి రాకేష్, పి.డి నాగార్జున, ఉపాధ్యాయులు విద్యార్థి హర్షత్ ను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన కనబరచాలని ఆకాంక్షించారు..

# జూబ్లీహిల్స్ లో వడ్డేపల్లి రాజేశ్వరరావు విస్తృత ప్రచారం....

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని వినాయకరావు నగర్ , శివాజీ నగర్ లో నిర్వహించిన మహాపాదయాత్రకు ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచ్చేయగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్ పల్లీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

# అకాల వర్షాలతో రైతులకు అవస్థలు







» కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు లేక ఇబ్బందులు
» తడిసిన ధాన్యాన్ని మ్యాచర్ లేకుండా కొనుగోలు చేయాలి
» ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

అకాల వర్షాలు రైతుల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. రైతులకు కొనుగోలు కేంద్రాలలో సరైన వసతులు లేకపోవడంతో వర్షాలు పడ్డప్పుడు వడ్లు నీటిలో తడిసిపోవడం, నాణ్యత కోల్పోవడం, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు తడిసిపోవడం వంటివి జరుగుతున్నాయి. భారీ వర్షాలు ఈదురు గాలుల వల్ల పండిన పంటలు నేలకొరిగి నాశనమవుతున్నాయి. దీనివల్ల పెట్టుబడి పెట్టిన సొమ్ము కూడా తిరిగి రాక, రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పంటలు కోతకు వచ్చే సమయంలో అకాల వర్షాలు కురవడం వల్ల ధాన్యం గింజలు తడిసి రంగు మారిపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో, నీరు నిలిచిపోవడం వల్ల పంటలు పూర్తిగా నష్టపోతున్నాయి. మంగళవారం ఉదయం వేములవాడ పట్టణంతోపాటు చుట్టుపక్కల కురిసిన అకాల వర్షంతో బాల్ నగర్ తదితర గ్రామాలలోని వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో లేక కొనుగోలు కేంద్రాలలోని వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఎన్నికల సమయంలో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చే సందర్భంలో రైతులను ఆదుకుంటాం సరైన మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని, మాటలు చెబుతారే తప్ప ఒక రాజకీయ నాయకుడు వచ్చి కనీసం రైతులను పరామర్శించిన దాఖలాలు లేవని, రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించలేక టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచలేక, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేక ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతు రాజ్యం అని చెప్పుకునే ప్రభుత్వం స్పందించి, రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలతో పాటు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచి, తడిసిన ధాన్యాన్ని మ్యాచర్ లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# యువ ఉపాధ్యాయుడి కృషితో విద్యార్థికి బంగారు భవిష్యత్తు

**-రాష్ట్ర స్థాయి క్రీడా పోటిలకు ఎంపికైన 4వ తరగతి విద్యార్థి కార్తీక్**
**-ప్రధానోపాధ్యాయులు అశోక్**





**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా, అందోలు నియోజకవర్గంలోని, వట్టిపల్లి మండలం దరఖాస్తుపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థి మంతూరి కార్తీక్ (తండ్రి మంతూరి అంజయ్య) రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికై గర్వకారణంగా నిలిచాడు.
మారుమూల గ్రామమైన దరఖాస్తుపల్లి నుండి మండల స్థాయిలో ప్రథమంగా ఎంపికైన కార్తీక్, ఆపై జిల్లా స్థాయిని దాటి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చాడు. దీంతో 2025%-%26 విద్యా సంవత్సరానికి హనుమకొండ క్రీడా పాఠశాలలో సీటు సంపాదించాడు.
ఈ విజయానికి యువ ఉపాధ్యాయుడు బి. అశోక్ నిరంతర శ్రద్ధ, కృషి ప్రధాన కారణమని గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామ యువకులు ప్రశంసించారు. అనంతరం మండల విద్యాధికారి రంజిత్ కుమార్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. విద్యతోపాటు క్రీడా ప్రోత్సాహం కూడా సమానంగా అందుతోందని అన్నారు ఉపాధ్యాయులు అశోక్ లత చేసిన కృషి ప్రశంసనీయమైనదని వారిని అభినందించారు.
గ్రామస్థులు విద్యార్థి కార్తీక్ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. చిన్నారిలో ఉన్న ప్రతిభను గుర్తించి, దాన్ని తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల కృషి మరువరానిది అని పలువురు కొనియాడారు.

# ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ సంబరాలు.ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు




**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 4**

జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజె) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ లోని ఫెడరేషన్ కార్యాలయంలో మంగళవారం వజ్రోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు.
ముందుగా జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ డాక్టర్ కె. విక్రమ్ రావుకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాపురావు మాట్లాడుతూ ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. దేశంలోనే 28 రాష్ట్రాల తో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ లోని జర్నలిస్టుల సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజె కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ వస్తున్నదన్నారు. అందులో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ తక్షణం అమలు చేయాలి. జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలి. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గత సంవత్సరంన్నర కాలంగా అక్రిడేషన్లను పొడిగించడం సరికాదన్నారు. వెంటనే నూతన అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు, కొమ్ము గణేష్, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, నాయకులు శంకర్ రెడ్డి, సతీష్, జీవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో నేరం చేసిన వారు తప్పించుకోలేరు

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే
- ఈ సంవత్సరంలో 71 కేసుల్లో 82 మందికి జైలుశిక్షలు, జరిమానాలు
- న్యాయ నిరూపణలో జిల్లా పోలీసులు విశేష కృషి



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

సమాజంలో నేరం చేసిన వారు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోలేరని, వారికి తప్పకుండా న్యాయస్థానాల్లో శిక్ష పడుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితె అన్నారు. ఈ సంవత్సరం (జనవరి నుండి అక్టోబర్) కాలంలో జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించి న్యాయస్థానాల్లో 71 కేసుల్లో తీర్పులు వెలువడగా వాటిలో 82 మంది నేరస్తులకు జైలు శిక్షలు, జరిమానాలు విధించబడ్డాయని ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు, ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణ జరిపి న్యాయ నిరూపణతో శిక్షలు పడేలా చేస్తున్నామని, క్షణికావేశంలో చేసిన నేరాలకైనా న్యాయశిక్ష తప్పదని, అందరూ చట్టానికి లోబడేలా ప్రవర్తించాలని అన్నారు. జిల్లాలో మహిళలపై నేరాలు, మద్యం, గంజాయి, దొంగతనాలు, మోసపూరిత ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి,కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాలతో ప్రాసిక్యూషన్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా ప్రాసిక్యూషన్ అధికారులు, సీఐలు,ఎస్ఐలు, ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా కేసుల పురోగతిని సమీక్షిస్తూ,తీర్పులు శిక్షల రూపంలో రావడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు పోలీసుల పట్ల నమ్మకం ఉంచి చట్టాన్ని పాటిస్తూ సహకరించాలని పిలుపునిచ్చారు.

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న**

# - నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి







**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 4**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్ లో మాగంటి సునీతమ్మ కోసం మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కారు గుర్తుకి ఓటు వేయవలసిందిగా ఆమె కోరారు. గడపగడపకు వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ బుల్డోజర్ ప్రభుత్వాన్ని వద్దని ప్రజలు కోరుకుంటున్నారు అని గడిచిన ఈ 2 సంవత్సరాల లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు. కాబట్టి ఈ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందని వారు తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు

# బద్ది పోచమ్మ కు భక్తుల బోనాలు






**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ దేవాలయానికి మంగళవారం బోనాలతో భక్తులు పోటెత్తారు. సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ భీమేశ్వరాలయాల్లో మొక్కులు చెల్లించుకున్న భక్తులు తెల్లవారి బద్ది పోచమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. ఉదయం భక్తులు బోనం వండి, అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, సులువుగా దర్శనమయ్యే విధంగా అనుబంధ ఆలయాల సూపరిండెంట్ గుట్ట రాజు, ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

# శృంగేరి పీఠాధిపతికి ప్రభుత్వ విప్ ఘనంగా వీడ్కోలు





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

ధర్మ విజయయాత్రలో భాగంగా 18 రోజుల పాటు తెలంగాణలోని హైదరాబాద్, కొంపల్లి, బాసర, వేములవాడ, అలాగే భాగ్యనగరంలో పలు క్షేత్రాలు సందర్శించి మంగళవారం ప్రత్యేక విమానంలో శృంగేరి పీఠానికి బయల్దేరిన శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో నల్లకుంట శంకర మఠం ధర్మాధికారులు, తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులు రాధాకృష్ణ శర్మ, భక్తులతో కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తీక్ ఉన్నారు.

# గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

- చిన్న బోనాలలో కౌన్సెలింగ్ ప్రక్రియను పరిశీలించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీకి మంగళవారం నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. 2025-2026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం కౌన్సెలింగ్ నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఆ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ డెస్క్ లు, సర్టిఫికెట్ల పరిశీలనను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల కో ఆర్డినేటర్ జే జే థెరిసా తదితరులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పనిచేసే వారికే పట్టం

- వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

డిసెంబర్ లో జరిగే హైదరాబాద్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో న్యాయవాదుల సమస్యలను పరిష్కరించే వారికే పట్టం కడతామని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. మంగళవారం బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థి హైకోర్టు ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్ ప్రచారంలో భాగంగా వేములవాడ బార్ అసోసియేషన్ హాల్ కు విచ్చేసి తనకు మద్దతు తెలిపి గెలిపించినట్లయితే న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ గతంలో బార్ కౌన్సిల్ మెంబర్లుగా గెలుపొందినవారు న్యాయవాదుల సమస్యలను పట్టించుకోలేదని, కనీసం బార్ కౌన్సిల్ కు వెళ్ళిన సందర్భంలో పలకరించిన దాఖలాలు లేవని, చాలా సమస్యలతో న్యాయవాదులు సతమతమవుతున్నారని, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, పొత్తూరు అనిల్ కుమార్, గోగికారి శ్రీనివాస్, నక్క దివాకర్, గొంటి శంకర్, హరికృష్ణ, గుజ్జే మనోహర్,బొజ్జ మహేందర్, బొడ్డు దేవయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి .షాది ముబా రక్ .సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

- నిరుపేదలకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయి
- కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి

**సంగారెడ్డి నవంబర్ 04 తెలుగు వెలుగు సత్యం రిపోర్టర్**

:- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పుల్కల్



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి అన్నారు మంగళవారం నాడు పుల్కల్ మండల కార్యాలయం లో షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి సీఎం సహాయ నిధి చెక్కులను ఆయా గ్రామాల లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా అట్టి చెక్కులనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట ఇస్తే మడమతిప్పని తమ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని త్వరితగతిన అమలు చేసి తీరుతుంది అన్నారు. మండలంలోని 44మంది కి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా రూ,44 లక్షల రూ.5 వేల రూ 104 రూపాయల చెక్కులను అందజేశారు. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 16 లక్షల 56వేల 500 లా రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా మండలంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు 80 శాతం వరకు పూర్తి అయ్యాయని వాటికి సంబంధించిన బిల్లులు కూడా అందజేయడం జరిగిందన్నారు కావున రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు నిరుపేదలు ముందుకు వచ్చి తమకు ఇల్లు కావాలంటే వెంటనే మంజూరు చేసి వారికి ఇంటి నిర్మాణ ధ్రువపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. నిరుపేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాలేని కృషి చేస్తుందన్నారు

# మేడారంపనులుసరె,,,,,, సారలమ్మ సన్నిదిలో సమస్యలు!!

- పిచ్చిమొక్కలతో అద్వాన్నంగా విడిదిగృహం,,
- పనికి రాకుండాపాడైనమరుగు దొడ్లు,,
- ఉరుస్తున్నసారలమ్మఆలయంపై పట్టింపేది,,?
- అదికారుల నిర్లక్ష వ్యవహారం ,,

**తెలుగు వెలుగు**



మహజాతర ముంచకొస్తుంది,మేడారంలో గద్దెలు ప్రహరిగోడ పనులు చేపిస్తున్నారు, కాని సారలమ్మ కొలువుదీరిన కన్నెపెల్లిలో సమస్యలు నెలకున్నయి, మేడారం పనులు సరే గాని సారలమ్మ గుడి ఆవరణలో సమస్యలపై పట్టింపేదని పూజారులు, గ్రామస్తులు భక్తులు ప్రశ్నిస్తున్నారు, సారలమ్మ నుదర్సించుకునేందుకు కన్నెపెల్లికి వచ్చిన భక్తులు విడిదికోసమని నిర్మించిన విడిదిగృహం పిచ్చిమొక్కులు మొలచి అద్వాన్నంగా మారిందని, అందులో విడిదిచేసెందుకు భక్తులు వెల్లడంలేదని భయపడుతున్నారని అంటున్నారు, భక్తులు ఆరుబయట చెట్లకిందనెఇదిలా వంటా,వార్పుచేసుకుని,సేదతీర్చుకుంటున్నారని తెలిపారు,ఇదిలా ఉండగా భక్తులకోసం నిర్మించిన మరుగుదొడ్లు కూడపనికి రాకుండా పోయాయి భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

# ములకలపల్లి మండలం లో రాష్టియా లోక్ దళ్.

- ఆధ్వర్యంలో జన చైతన్య రథయాత్ర

**తెలుగు వెలుగు నవంబర్ 4**



ములకలపల్లి మండలంలో ప్రచార రథంతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యం పరుస్తూ గ్రామ గ్రామాన రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రచారాన్ని నిర్వహిస్తున్న రాష్ట్రాయ లోక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడకం ప్రసాద్ దొర. ములకలపల్లి మండల అధ్యక్షులు వాడే రమేష్ కోంద్రు బాబురావు పెంటయ్య బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట, పోతారం పాఠశాలల్లో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**తెలుగు వెలుగు/ మల్యాల నవంబర్04**



మల్యాల మండలంలో రామన్నపేట. పోతారం గ్రామంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన మల్యాల మండల విద్యాధికారి జయసింహ. బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. మోదీ కానుకగా ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ క్లాస్ చదివే సరస్వతీ పుత్రులందరికి సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ , విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే మల్యాల మండలంలోని రామన్నపేట లో 35. పోతారం లో 18. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను మంగళవారం రోజున అందించడం జరిగిందని బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం తెలిపారు. మల్యాల మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి. ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేశారు.

# న్యూ శాయంపేట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని డిమాండ్

- సిపిఎం
- గుడిసె వాసులకు పట్టాలు మంజూరు చేయాలని కాజీపేట తహసిల్దార్‌కి వినతిపత్రం సమర్పణ

**తెలుగు వెలుగు: కాజీపేట, నవంబర్ 4:**



కాజీపేట మండలంలోని 31వ డివిజన్ న్యూ శాయంపేటలో నిర్మాణం పూర్తయి ఏళ్లుగా ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు కేటాయించాలని సిపిఎం పార్టీ కాజీపేట మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ భావ్ సింగ్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ, “న్యూ శాయంపేట డబుల్ బెడ్ రూమ్ నిర్మాణంలో భూములు కోల్పోయిన దళితులకు ప్రాధాన్యతగా ఇండ్లు కేటాయించాలి. సర్వే నం. 579లో గల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని దశాబ్దాలుగా నివసిస్తున్న సూర్జిత్ నగర్ వాసులకు కూడా పట్టాలు ఇవ్వాలి” అని కోరారు. అలాగే గత ప్రభుత్వంలా ఈ ప్రభుత్వం కూడా పేదల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆయన విమర్శించారు. న్యాయంగా సర్వే చేసి అర్హులైన పేదలకు ఇండ్లు, గుడిసె వాసులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాంబయ్య తెలిపారు

# రేణికుంట బస్సు ప్రమాద బాధితులను జాగృతి పరామర్శ.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 04**



తిమ్మాపూర్ మండలం రేణికుంట వద్ద మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడిన 15 మంది ప్రయాణికులను జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఇటీవలి కాలంలో ఆర్టీసీ బస్సుల ప్రమాదాలు పెరుగుతున్నాయి. చాలా మంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడి ఇబ్బందులు పడుతున్నారు.కుటుంబంలో ఒకరు దూరమైతే ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వస్తోంది అన్నారు.ప్రభుత్వం ఆర్టీసీ డ్రైవర్లపై ఒత్తిడి తెచ్చి అదనపు డ్యూటీలు వేయడం, టార్గెట్లు విధించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రవాణా శాఖ మంత్రి మన జిల్లా నుంచే ఉన్నందున బాధితులను ఆదుకోవాలని గుంజపడుగు హరిప్రసాద్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, జిల్లా నాయకులు చంటి శ్రీనివాస్, కుతాడి శ్రీనివాస్, గల్లపల్లి రత్నాకర్, హస్నాబాద్ రాజ్ కుమార్, కొత్తూరి రఘు, దుర్శెట్టి లక్ష్మణ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి

- మహాసభల లోగో ఆవిష్కరించిన ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే




**తెలుగు వెలుగు: వరంగల్**

డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో జరగబోయే పి డి ఎస్ యు రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో మహాసభల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమెతో పాటు ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ మాట్లాడుతూ “చారిత్రాత్మక పోరాట వారసత్వం ఉన్న వరంగల్‌లో మహాసభలు జరగడం గర్వకారణం” అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల విద్య పేదలకు దూరమవుతోందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ క్షీణిస్తోందని విమర్శించారు. కార్పొరేట్ ప్రాధాన్యతతో ప్రభుత్వాలు విద్యారంగాన్ని ధ్వంసం చేస్తున్నాయన్నారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు మూసివేతకు గురవడం దానికి ఉదాహరణ అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 ద్వారా విద్యను పూర్తిగా ప్రైవేటు పరం చేయాలనే కుట్ర జరుగుతోందన్నారు. అలాగే పాఠ్యాంశాల్లో మూఢనమ్మకాలు, మతోన్మాదం చొప్పించడం ద్వారా విద్యార్థుల మెదళ్లను కలుషితం చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.

# విద్యార్థుల ఫీజు రియేంబర్స్ మెంట్ బకాయిలు విషయంలో మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వం

- ప్రభుత్వం విధ్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- ప్రైవేట్ కళాశాలల బంద్ కు బీసీ సంక్షేమ సంఘం మద్దతు
- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి:**



తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు చేస్తున్న బంద్ కు వరంగల్ జిల్లాలో బీసీ సంక్షేమ సంఘం మద్దతు ఉంటుందని వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా నర్సంపేటలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్పులు గత నాలుగు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడమే కాక గత నెలలో అసెంబ్లీ సాక్షిగా కళాశాలలకు, విద్యార్థులకు ఇచ్చిన మాట నిలుపుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.

# చేపూర్ గ్రామంలో ఘనంగా భీమన్న దేవుని గదల ఊరేగింపు

**ఆర్మూర్ తెలుగు వెలుగు నవంబర్ (04)**



ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో ఆదివాసి నాయకపోడ్ కులస్తులు ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహించే వారి కుల దైవం భీమన్న దేవుని కళ్యాణం కార్తీక్ పౌర్ణమి రోజు నిర్వహిస్తారు, ఈరోజు భీమన్న దేవుని గదలను వదలను గ్రామ పురవీధులలో సంఘ సభ్యులు వారి కుటుంబ సభ్యులు పిల్లాపాపలతో ఊరేగింపు కార్యక్రమంలో నాయకపోడ్ కులస్తులు పాల్గొని దేవుని గదలను కులస్తుల ఇళ్లల్లోకి గదలను బాల్కొండ మండలంలో గల నాగపూర్ గ్రామ శివారులో ఉన్న గోదావరి నదిలో గదలను జలాభిషేకం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కులస్తులు వారి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి రాజీనామా చేయాలంటూ ఎస్ఎఫ్ఐ ఆందోళన

స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్

**తెలుగు వెలుగు: హనుమకొండ, నవంబర్ 4 :**




రాష్ట్ర విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని విద్యార్థి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం బాల సముద్రం వద్ద వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తూ ఎస్ఎఫ్ఐ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా 8,150 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

# భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**తెలుగు వెలుగు: సంగెం**

సంగెం: ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం సంగెం మండలంలోని బిక్కోజి నాయక్ తండా గ్రామంలో పరిశీలించారు. గ్రామ ప్రజలు, ఐటీడీఏ సంబంధిత అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించిన ఆయన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించాలంటూ అధికారులను ఆదేశించారు.

# క్రేన్ డి కొని వ్యక్తి మృతి:

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**




జిల్లా స్టాఫ్ రిపోర్టర్.సంగారెడ్డి రూలర్ :- కంది గ్రామం లోని ఆర్. టి. ఏ కార్యాలయ వద్ద ఉదయం 11.00 గంటల సమయంలో TS08FC 8308 నెంబర్ గల క్రేన్ వాహనం ఢీ కొట్ట గా లక్ష్మి నగర్, కంది కు చెందిన ఎగువే కస్తూరి భాయి , వయసు 70 సంవత్సరాల గల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందరు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు

# బి.ఆర్,గవాయి పై దాడి చేసిన లాయర్ రాకేష్ కిషోర్ పై వేంటనే కెసు నమాదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలి

- ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ఇంఛార్జి బోజ్జ సైదులు మాదిగ డిమాండ్ .



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట్ నవంబర్ 4**
మెదక్ జిల్లా గెస్ట్ హౌస్ లో మంగళవారం రోజున ఎమ్మార్పీఎస్ నాయకులు బి.ఆర్,గవాయి పై జరిగిన దాడిపై ఖండిస్తు లాయర్ రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ
మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి బొజ్జ సైదులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్, గవాయ్ గారి మీద లాయర్ రాకేష్ కిషోర్ దాడిని ఖండిస్తూ నిరసిస్తూ భారీ ఎత్తున జరగబోయే నవంబర్ 17న చలో ఢిల్లీ విజయవంతం చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.దేశభక్తులు ఎవరో దేశ ద్రోహులు ఎవరో చర్చ ఈ దాడి ఘటన ద్వారా సమాజంలో తీవ్రమైన చర్చ జరుగుతుందన్నారు.ధర్మం ముసుగులో దాడి చేస్తే కేసులు ఉండవా అని అన్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరించేవాళ్ళను దేశ ద్రోహులుగా గుర్తించాలన్నారు కేంద్రం జస్టిస్ సిజెఐ మీద బూటుతో దాడి చేస్తే చట్టపరమైన చర్యలు ఎందుకు లేవు కత్తితో దాడి చేసినా ఇంతేనా పరిస్థితి ఉన్నతమైన ధర్మ న్యాయ రాజ్యాంగ స్థాయిలో విధి నిర్వహణలో ఢిల్లీ సుప్రీంకోర్టు జడ్జిలకు కూడా అంటరాని వివక్ష అని దాడులు తప్పడం లేదన్నారు అయితే సామాన్యుల పరిస్థితి ఏంటో ఢిల్లీ పోలీస్ యంత్రాంగం తెలుసుకోవాలన్నారు
మమ్మల్ని అంటరానివారిగా చేసింది ఏ ధర్మమో జవాబు కావాలి అని కేంద్రాన్ని అడిగిన ప్రశ్నకు ఇకనైనా కేంద్రం మౌనం వీడాలన్నారు సిజెఐ పై దాడికి నిరసనగా నవంబర్ 17 న ఛలో ఢిల్లీ. కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున గ్రామ గ్రామాల నుండి సామాజిక దళిత సంఘాల ఇతర నాయకులు తరలిరావాలన్నారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల నవంబర్ 1న హైదరాబాదులో జరిగిన మహా నిసన ప్రదర్శన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ముందుగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ బి.ఆర్, గవాయి గారిపై అమానుష దాడి జరిగిన నేపథ్యంలో దేశ భక్తులు ఎవరో ,దేశ ద్రోహులు ఎవరో విస్తృతంగా చర్చ జరగాలని, లేకుంటే భవిష్యత్తులో ఎంతో ప్రమాదం ఉందన్నారు భారతదేశంలో ఉంటూ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న వారు ,రాజ్యాంగాన్ని దిక్కరిస్తున్న వాళ్ళ దేశద్రోహులుగానే ప్రకటించాలన్నారు వారి మీద దేశద్రోహం కేసులు పెట్టాలన్నారు ఎందుకు పెట్టలేద్ సమాధానం చెప్పాలన్నారు.రాజ్యాంగ వ్యవస్థలో అత్తున్నతమైనదిగా ఉన్న సుప్రీం కోర్టులో చీఫ్ జస్టీస్ దళితుడైన బి.ఆర్,గవాయ్ మీద అమానుషమైన దాడి నెలకు పైన కావస్తున్నా నేటికీ చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం జరిగిన దాడి కంటే మరొక అన్యాయమే అన్నారు.దేశంలో ఉన్న దళితులే కాదు ప్రపంచ వ్యాప్తంగా జీవిస్తున్న మన దళితులందరూ గర్వపడేలా అధిపత్యం మను ఆధర్మం విశ్వాసాల ముసుగులో మనల్ని అన్నదోక్కాలని చూస్తున్న శక్తులకు గుండెలదిరేలా నవంబర్ 17 తేదీన చలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ప్రదర్శన కు నాయకులకు పెద్ద ఎత్తున జన సమీకరణతో తరలిరావాలని పిలుపునివ్వడం జరిగినది.మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యనిర్వాక అధ్యక్షులు అ స్తారుగళ్ళ బాలరాజ్, జిల్లా అధికార ప్రతినిధి ఎన్నెల్లి సుధాకర్, సీనియర్ నాయకులు దండోలా సామిల్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి మహేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పరమేష్, జిల్లా కార్యదర్శి రాములు, మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు మాధవి, పుష్ప, వికలాంగుల విహెచ్పిఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు పాండు, స్వరూప,మండల నాయకులు రామస్వామి,
నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువులు ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోండి

- గుండ్రెడ్డిపల్లి లో విజయవంతంగా ఉచిత పశు వైద్య శిబిరం
- జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య





**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్, 4 వెల్దుర్తి**
పశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే వాటి పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం అని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య తెలిపారు. మంగళవారం ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్స్ 320 డి డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఫర్ వెటర్నరీ క్యాంప్స్ లయన్ డాక్టర్ లింగమూర్తి జన్మదినం సందర్భంగా గుండ్రెడ్డిపల్లి లో ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురీ కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత మేఘా పశు వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులకు శుభ్రమైన నీరు అందించడం, పచ్చి మేత ఇవ్వడం, వేడి వాతావరణంలో నీడ కల్పించడం, వ్యాధులను నివారించడానికి టీకాలు వేయించడం, వ్యాధులు సోకితే వెంటనే ఇతర ఆరోగ్యకరమైన పశువుల నుండి వేరుచేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. పశు సంరక్షణ అనేది ప్రతి రైతు బాధ్యత అని పశువుల గురించి రైతు కుటుంబాలు పూర్తి అవగాహనతో ఉండి పశువుల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ సిద్దిపేట రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త మాట్లాడుతూ నేటి బర్త్ డే బాయ్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ లయన్ డాక్టర్ లింగమూర్తి తన జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 5వ తేదీన తన ఒక నెల జీతం డబ్బులు హెచ్చించి పశువులకు బల సంవర్ధక మందులు రైతులకు అందించి వాటిని ఎలా ఎప్పుడూ ఉపయోగించాలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తూప్రాన్ సీనియర్ పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీశ్రీ మాట్లాడుతూ పశువులను పెంచడం తోపాటు వాటి సంరక్షణ అనేది చాలా ముఖ్యమైన పాత్ర అని అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశు వైద్యుడిని సంప్రదించాలనీ సూచించారు. అనంతరం తూప్రాన్ లయన్స్ క్లబ్ లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు మాట్లాడుతూ పశు వులకు ఎల్లప్పుడూ శుభ్రమైన, స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉంచాలన్నారు. నీటి తొట్టెలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. పశువులకు పచ్చి మేతతో పాటు ఎండు మేత కలిపి అందించాలన్నారు. ప్రతిరోజూ పశువులకు అవసరమైన మొత్తంలో దాణా ఇవ్వాలన్నారు. పశు వులకు అవసరమైన వ్యాక్సిన్లు, టీకాలు సకాలంలో వేయించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ తిరుపతి, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురి కృష్ణారెడ్డి, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గుప్త, జోన్ చైర్మన్ లయన్ ఆకుల సుఖేందర్, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ శంభుని శ్రీనివాస్, సెక్రెటరీ నాగరాజు, లయన్ బ్రహ్మాచారి, లయన్ సంజీవ్, లయన్ రామచంద్రం, లయన్ నాగరాజు, లయన్ రవి, పశు వైద్య సిబ్బంది రాజిరెడ్డి, రవి, చిరంజీవి, రామస్వామి, అశోక్, రమేష్, కృష్ణ, రామకృష్ణ, నిషారొద్ధిన్, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయానికి కూకట్పల్లి టీం బజరంగ్ దళ్ మైక్ సెట్ సౌండ్ సిస్టం బహుకరణ...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లిలోని టీం బజరంగ్ దళ్ సభ్యుల ఆధ్వర్యంలో లక్ష రూపాయల విలువ చేసే సౌండ్ సిస్టమ్ (మైక్ సెట్) సామగ్రిని కూకట్ పల్లి అయ్యప్ప స్వామి ఆలయానికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మొదటి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు (గురుస్వామి) కరకమలములచే సౌండ్ సిస్టమ్‌ను ప్రారంభించారు.
అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయం భక్తి, నియమం, నియమాచరణకు ప్రతీక అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆధునిక సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం ఆనందదాయక మనీ భక్తులు భక్తిశ్రద్ధాలతో స్వామి సేవలో పాల్గొని ఆశీర్వాదాలు పొందాలని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీం బజరంగ్ దళ్ అయ్యప్ప స్వాములు అవినాష్ రావు, అరుణ్ రావు, రామ్మోహన్ రావు, కార్తీక్ రావు, భాను, నరేష్, పవన్, ప్రశాంత్, భారత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కళారత్నం రాధాకృష్ణకు ఘన సత్కారం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 04:**
2026 ఏప్రిల్ లో ఉద్యోగ విరమణ చేయబోతున్న సింగరేణి క్రీడా, కళాకారుడు ఆర్జి-3 ఏరియా ఓసిపి-1 కన్వేయర్ ఆపరేటర్ కొంద్ర రాధాకృష్ణను మంగళవారం ఘనంగా సన్మానించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి సిఈఆర్ క్లబ్ లో నిర్వహిస్తున్న సింగరేణి కంపెనీ స్థాయి సాంస్కృతిక పోటీల సందర్భంగా పలు ఏరియాల నుండి హాజరైన కళాకారులు రాధాకృష్ణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాధాకృష్ణ ఒక క్రమశిక్షణ కలిగిన క్రీడా, కళాకారుడని, 1992లో సింగరేణి సంస్థలో ఉద్యోగంలో చేరినప్పటి నుండి కళలలో రాణిస్తూనే క్యారంబోర్డు, టేబుల్ టెన్నిస్, హాకీ క్రీడాకారుడిగా రాణించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొని పలు పతకాలు సాధించాడన్నారు. కోల్ ఇండియా సాంస్కృతిక పోటీలలో లలిత గీతాలు, గజల్ గాయకుడిగా పాల్గొని పలు పతకాలు సాధించాడని కొనియాడారు. ఉద్యోగ విరమణ పేరుతో ఒక మంచి కళాకారుడు దూరమవుతున్నా.. ఉద్యోగ విరమణ అనేది అనివార్యమని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కళాకారులు చంద్రపాల్, బత్తుల రమేష్, అల్లం రమేష్, కేఎల్ఎన్ ప్రసాద్, సంగ రాజ సమ్మయ్య, వాసాల రమేష్, తాళ్లపల్లి నారాయణ, అడిచర్ల శ్రీనివాస్, కుమారస్వామి, ఓదెలు, కాసిపాక రాజమౌళి, అంజన్న, రాయమల్లు, కట్ట రాజు, మల్లి, సిరిపురం శ్రీనివాస్, మేడ మల్లేష్, దేవయ్య తదితరులు పాల్గొని రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఓసిపి-1లో ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిన ఎన్.రాధాకృష్ణ మందమర్రి ఏరియా జీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఐఎన్టీయూసీ, రెసిడెన్షియల్ కమిటీ, మైన్స్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఉయ్యాల కుమారస్వామి, ఆర్జి-3, ఏపీఏ రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బత్తుల రమేష్, అడ్రియాల ప్రాజెక్టు మైన్స్ కమిటీ మెంబర్ తిప్పని ఓదెలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాధాకృష్ణ పోటీలలో ఆలపించిన లలితగీతం, గజల్ ప్రేక్షకులను విశేషంగా అలరించాయి.

## జూబ్లీహిల్స్లో బిఆర్ఎస్ ప్రచారం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేతృత్వంలో ఎర్రగడ్డ డివిజన్ లోని శాస్త్రి నగర్ 371, 372,373 బూత్ లలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,రాగిడి లక్ష్మారెడ్డి, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్ ని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల బద్రయ్య, వేముల ఆంజనేయులు, పల్లపు బాబు, రవీందర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో గెలవాలంటే క్రమశిక్షణ ముఖ్యం

- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి
- బట్టి చదువులకు స్వాస్తి చెప్పాలి
- ఎంపీ మాధవనేని రఘునందన్ రావు




**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 4**
యువత గెలవాలంటే క్రమశిక్షణ ముఖ్యమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విద్యార్థులకు తెలియజేశారు. మెదక్ పట్టణంలోని స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా యువజనోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో గెలవాలంటే క్రమశిక్షణ ఒక్కటే మార్గం అన్నారు. బట్టి చదువులకు స్వాస్తి చెప్పి విశ్లేషణాత్మకంగా చదవాలన్నారు. లక్ష్యం చేరాలంటే సోషల్ మీడియాను దూరంగా ఉంచాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మహిళా క్రికెట్లో భారత మహిళా జట్టు విజయం సాధించి 140 కోట్ల మంది భారతీయుల అభిమానాన్ని చురగోన్నారని గుర్తు చేశారు. యువతలో గెలుస్తానని తపన ఉండాలన్నారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశ క్రీడల్లో వెనుకంజులో ఉందన్నారు. దాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి యువకులందరూ కృషి చేయాలి అన్నారు. ప్రతి వ్యక్తిలో యోగా నిత్యజీవితంలో భాగం కావాలన్నారు. యువకులు తల్లిదండ్రులు ఆశయాలని నెరవేరుస్తూ వాళ్ళ లక్ష్యాలను సాధించాలని కోరారు. తెలంగాణ నుంచి నిక్కత్ జరీన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్, ప్రశంసా పత్రం అందించి, శలువతో ఎంపీ రఘు నందన్ రావు సత్కరించారు
కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు గడ్డం అశోక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు దామోదర దీపోత్సవ ముగింపు వేడుకలు



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 4:**
గత నెల రోజులుగా జహీరాబాద్ పట్టణంలోని హనుమాన్ మందిరం లో కొనసాగుతూ వస్తున్న దామోదర దీపోత్సవ వేడుకలు బుధవారం నాడు ఘనంగా నిర్వహించనున్నట్లు హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు 108 దీపాలతో దీపారాధన ప్రారంభం అవుతుందని, అనంతరం హనుమాన్ మందిరం పై అంతస్థులో ఉన్న ఫంక్షన్ హాల్ లో తులసి హారతి, దామోదర దీపారాధన కీర్తనలు, భజనలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కంది అక్షయ పాత్ర, హరేకృష్ణ మందిరం నుండి విభిషణ్ ప్రభుజీ, సాక్షి గోపాల్ ప్రభుజీ లు విశేష అతిథులుగా విచ్చేసి దామోదర మాస విశిష్టతలను వివరిస్తారని పేర్కొన్నారు. భక్తులు సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసి మహాప్రసాదాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు

## 42/శాతం బిసి రిజర్వేషన్, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని,ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి: కూస సుదర్శన్**



చెన్నారావుపేట: బీసీ రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు జస్టిస్ వి ఈశ్వరయ్య టి చిరంజీవులు ఐఏఎస్ రిటైర్డ్ బీసీ ఎస్సీ ఎస్టీ- జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్, బి బాలరాజు గౌడ్ ఆదేశాల మేరకు చెన్నారావు పేట మండల తహసీల్దార్ కి 42 శాతం బీసీ రిజర్వేషన్ల ను విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేయుటకు బిల్లును 9th షెడ్యూల్లో వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో చేర్చాలని కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విజ్ఞాపన పత్రాన్ని 42% బిసి రిజర్వేషన్ల సాధన సమితి, బీసీ ఎస్సీ ఎస్టీ- జేఏసీ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం మరియు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ - జేఏసీ రజక సంఘం నాయకులు , ఉప్పుల బిక్షపతి, మర్రి రమేష్, మంతెన బాబు,చెరిపెల్లి అఖిల్, మిట్టపల్లి రవళి, బీసీ ఎస్సీ ఎస్టీ- జేఏసీ చెన్నారావుపేట మండల కోఆర్డినేటర్ అలువాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక

**గంభీరావుపేట నవంబరు 4**
**తెలుగు వెలుగు**





రాజన్న సిరిసిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగన్నపేటలో 1974-75 సంవత్సరంలో 10వ, తరగతి చదువుకొని 50 వసంతాలు గడిచిన సందర్భంగా స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమ బాల్యపు జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. తాముచదివిన పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించడం జరిగింది.పాఠశాల విద్యార్థులు రాసిన పద్యాలు, కవితలు పుస్తక ముద్రణ కొరకు ఆర్థిక సాయంచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను పాఠశాలలోని బాలకవులను సన్మానించడం జరిగింది.

## శ్రీమద్ భగవద్గీత 18వ అధ్యాయం శ్లోకముల పోటీలో శ్రీ భాషిత విద్యార్థిని విద్యార్థులు

**ఆర్మూర్, తెలుగు వెలుగు నవంబర్ (04)**



ఇందూరు జిల్లా స్థాయి శ్రీమద్భగవద్గీత 18వ అధ్యాయం శ్లోకముల పోటీలలో శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు ఇందూరు జిల్లా స్థాయి శ్రీమద్భగవద్గీత 18వ అధ్యాయం శ్లోకముల పోటీలు బాలాజీ సత్సంగ్ వారి ఆధ్వర్యంలో శ్రీ భాషిత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో నాలుగవ తరగతి మరియు ఐదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు గీతా శ్లోకాలను స్పష్టతతో, భావస్ఫూర్తితో పఠించడం ద్వారా తమ భక్తి భావాన్ని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమానికి శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ అధ్యక్షత వహించారు. ప్రధాన అతిథులుగా బాలాజీ సత్సంగ్ ప్రతినిధులు కృష్ణ కుమార్ గుప్తా, రవినాథ్,మరియు హరి జీవన్ పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై గ్రామసభ ఏపీఓ శ్రావణ్ కుమార్ తో ప్రజలు చర్చ

**తెలుగు వెలుగు రొడ్డ శంకర్, నవంబర్ :04**



వాంకిడి మండల కేంద్రంలోని కానర్గం గ్రామంలో ఉపాధి పనులపై గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాంకిడి ఏపీఓ శ్రావణ్ కుమార్ హాజరై పలు ముఖ్య పనులపై చర్చించడం జరిగింది వారితోపాటు కార్యదర్శి సౌమ్య చారి,టి ఏ వెంకటేష్ గ్రామ ప్రజలు వివిధ పనులపై చర్చించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సునీల్ గ్రామ సభలో పాల్గొని వివిధ పనులపై చర్చించారు

## రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి, ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ ల పంపిణీ

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**



ఈరోజు సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం సింగీతం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి దాత కమలాకర్ రాజు గారు స్కూల్ పిల్లలకు స్పోర్ట్స్ డ్రెస్ లను అందించడం జరింగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య గారు హాజరయ్యారు రాయికోడ్ మండల విద్యాధికారి మాణయ్య సార్ రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ గారు,సింగీతం గ్రామ మాజీ సర్పంచ్ అంబన్న గారు, రోటరీ క్లబ్ అధ్యక్షులు కిషన్ గారు, సెక్రెటరీ అంజయ్య గారు,Retd Meo అంజయ్య గారు,ప్రతాప్ రెడ్డి గారు,శ్రీకాంత్ గారు,వేణుగోపాల్ గారు,రాజు కురుమ, రఫిక్ మియా,మూస, వీరేశం,మోహన్,అనిల్,జాఫర్, పాండు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీలు ఎక్కడ...

- అన్నం తినలేక పోతున్నా విద్యార్థులు..
- టిఫిన్ బాక్స్ లే దర్శనమిస్తున్నాయి..

**గంభీరావుపేట నవంబరు 4**
**తెలుగు వెలుగు**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనం తనిఖీలు లేక,, విద్యార్థులకు మెనూ పాటించకుండా, సాంబారు పోయడంతో, తినలేక పోతున్న మంటూ విద్యార్థులు, ఇంటి నుండి టిఫిన్ బాక్సులు తెచ్చుకొని తింటున్న వైనం చోటుచేసుకుంది ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్తున్నప్పటికీ, విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందలేక ఇంటి నుండి దాదాపు 81 మంది విద్యార్థులకు గాను 20 మందే భోజనం చేస్తున్నారు మిగతా వారందరూ ఇంటినుండే టిఫిన్ బాక్సులు తెచ్చుకొని తింటున్నారు,

**స్కూల్ బస్సు లేక విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది**

గంభీరావుపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు



బస్సులు సౌకర్యం లేక ఇంటికే పరిమితమై విద్యకు దూరమైతున్నారు వివరాలకు వెళ్తే గంభరావుపేట మండలం పీజీ డిగ్రీ కాలేజీ మోడల్ స్కూల్ చదువుతున్న విద్యార్థులు పాఠశాలలకు సమయానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు పాఠశాలలకు దూరమైతున్నారు. గత రెండేళ్ల క్రితం మండల కేంద్రంలో లింగన్నపేట గంభీరావుపేట గ్రామాల మధ్య మానేరు వాగుపై తాత్కాలికంగా పోసిన మట్టి రోడ్డు వాగు ఉధృతికి కొట్టుకపోవడంతో విద్యార్థులు బస్సుల సౌకర్యం లేక ఇబ్బంది పడుతూ సమయానికి పాఠశాలకు చేరుకోలేక ఇంటి వద్దనే ఉంటున్నారు.

## పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 4**

సుజాతనగర్ : పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర వారి కృషి కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.మంగళవారం సుజాతనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించారు. స్వచ్ఛత కాంపైన్ 5.0 కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన శుభ్రతా చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో ఏ ఏ పనులు చేపట్టారు అని ఉపాధ్యాయులను అడిగి ,ఈ రోజున చేయవలసిన పనులు సక్రమంగా జరగకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం చేపడుతున్న ప్రతి విద్యా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమన్వయంతో, విద్యార్థుల భాగస్వామ్యంతో, తల్లిదండ్రుల సహకారంతో అమలు చేసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవన నిర్మాణం లేదా వసతుల పెంపు కాదు, అది ఒక సమగ్ర ప్రక్రియ.అందులో ప్రధానోపాధ్యాయుడు కీలక నాయకత్వ పాత్ర పోషించాలి. విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం ఇవన్నీ ప్రధానోపాధ్యాయుని దిశానిర్దేశంపై ఆధారపడి ఉంటాయి, అని అన్నారు.పాఠశాలలోని టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్, కొన్ని టాయిలెట్లు మూసివేసి తాళం వేసి ఉంచినట్లు గమనించి అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం అందుబాటులో ఉన్న వసతులను వినియోగించకపోవడం నిర్లక్ష్యమని పేర్కొని, వెంటనే టాయిలెట్లను తెరిచి మరమ్మతులు పూర్తి చేయాలని పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి: -పెగడపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు లోక మల్లరెడ్డి

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా నవంబర్ 4**

అకాల వర్షాలతో ఆరుగాలం శ్రమించి పండిన పంట నీటి పాలు అయిందని అన్నదాతను హరిగోశలు పెడుతున్న వర్షాలు, వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు లోక.మల్లారెడ్డి అన్నారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఐకెపి ఆధ్వర్యంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు జరిపిన కేంద్రాలను సందర్శించిన మల్ల రెడ్డి రైతులు పడుతున్న కష్టాలను చూడలేక కల్లాల బాట కొనుగోలు సెంటర్ల బాట పట్టినట్లు పెగడపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల తో పెగడపల్లి మండలంలోని ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరి గోసపడుతున్న స్థానిక మంత్రిగా ఉన్న అడ్లూరి.లక్ష్మణ్ కుమార్ కి జూబ్లీహిల్స్ ఎలక్షన్ల మీదున్న శ్రద్ధ నియోజకవర్గ రైతుల పట్ల లేకపోవడం బాధాకరం అని మాట్లాడుతూ మండిపడ్డారు రైతులకు సరిపడా యూరియా మీరు అందించకుండా ఇబ్బందులు పడ్డ మా రైతులు అరకొర పండిన పంటలను అమ్ముదామని ఐకెపి సెంటర్లలో పోస్తే ఇప్పటివరకు కొనుగోలు ప్రారంభించని సెంటర్లు ఉన్నాయని విజ్ఞప్తి చేశారు



## ఎక్సైజ్ సీఐ వేధింపులు..మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

- విచారణ చేపట్టి వివరాలు వెల్లడిస్తాం . జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య
- ఎక్సైంజ్ సీఐ వేధింపులు..మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 4**



కొత్తగూడెం: కొత్తగూడెంలో ఎక్సైంజ్ మహిళ సీఐ వేధింపుల కారణంగా మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో సంచలనం సృష్టిస్తుంది. మహిళలను వేధించడం చూసాము కానీ ఒక మహిళ అధికారి కిందిస్థాయి ఉద్యోగిని వేధించడం ఎక్సైజ్ కానిస్టేబుల్ అఖిల సీఐ జయశ్రీ వేధింపులు తట్టుకోలేక శుక్రవారం ఇంట్లో టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆసుపత్రికి తరలించగా చికిత్స అనంతరం కుటుంబీకులతో సీఐ తనను అంటరానివారిగా చూస్తున్నారని, తనతో మాట్లాడిన లేదా తాను ఎవరితోనైనా మాట్లాడిన బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీంతో సోమవారం ఎక్సైజ్ ఆఫీస్ వద్ద ఆమె కుటుంబీకులు ధర్న చేపట్టారు. ఇదే విషయమై కొత్తగూడెం ఎక్సైంజ్ సూపర్డెంట్ జానయ్య అని వివరణ కోరగా ఈ సంఘటన మా దృష్టికి వచ్చిందని విచారణ చేపట్టి వివరాలు వెల్లడిస్తామని వారన్నారు.

## సంక్షేమ హాస్టల్లో సకల సౌకర్యాలు

- ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులకు స్వెటర్లు. బెడ్ షీట్లు పంపిణీ
- పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ .ఎంపీడీవో ఆనంద్ మేరీ

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**



ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యానభ్యాసిస్తున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు వారికి కావలసిన దుస్తులను ఇతర వస్తువులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది దీంతోపాటు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులకు పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ ఎంపీడీవో ఆనంద్ మేరీ అట్టి హాస్టల్ విద్యార్థులకు స్విట్టర్లు బెడ్ షీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఇక్కడ ఉన్న ప్రభుత్వ వసతి గృహంలో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు అంతేకాకుండా వారి ఆరోగ్యాలను ఎప్పటికప్పుడు పరీక్షించి రోగాల బారిన పడకుండా అట్టి హాస్టల్ వార్డెన్ దత్తు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు కావున గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో చేర్పించి వారి పిల్లలను ఉన్నత శిఖరాలకు చేరేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు అంతేకాకుండా విద్యార్థులకు అనునిత్యం చదువుతోపాటు వివిధ రకాల క్రీడల్లో సైతం ఇట్టి హాస్టల్ విద్యార్థులు ముందంజలో ఉండడం ఎంతగానో హర్షించదగ్గ విషయమని వారు అన్నారు

# గొప్ప మనసు చాటుకున్న అధ్యాపకులు,పూర్వ విద్యార్థులు

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి:**

నర్సంపేట పట్టణంలోని మహేశ్వర జూనియర్ కళాశాలలో ఆఫీస్ అసిస్టెంట్ గా పనిచేసిన వేణు ఇటీవల మరణించారు.తాము చదువుకున్న రోజుల్లో తమతో కలివిడిగా ఉంటూ, కళాశాలలో తమకు అన్ని రకాలుగా అందుబాటులో ఉన్న ఆఫీస్ అసిస్టెంట్ అకాల మరణం వారిని ఎంతగానో కలిచివేసింది.సుదూర ప్రాంతాల్లో ఎక్కడెక్కడో వారు స్థిరపడి ఉన్నా తమను ఓ తమ్ముడిగా భావించి కళాశాలలో ఎప్పటికప్పుడు తన సహాయ సహకారాలు అందించిన ఆయన కుటుంబానికి ఉడతాభక్తి సాయమనుకొని వారందరు ఏకమయ్యారు.2006 నుండి 2010 వరకు అదే కళాశాలలో పని చేసిన అధ్యాపకులు మరియు విద్యార్థులందరు కలిసి వేణు కుటుంబానికి తమ వంతు సాయం చేయాలని అందరూ ఏకమై 50వేల రూపాయలు పోగు చేసి వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేసారు.



# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 04**

ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాత్సకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి..అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్




కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్అండ్ బీ అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు.

# దివ్యాంగులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలి

- **అలింకో ఉపకరణాలు, సహాయక పరికరాలతో మేలు**
- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **ఇల్లంతకుంటలో అలింకో ఉపకరణాలు, సహాయక పరికరాల ఎంపిక శిబిరం పరిశీలన**
- **ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన**

**తెలుగు వెలుగు నవంబర్ - 04**

అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆద్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు సహాయ ఉపకరణాల పంపిణీకి నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



పిలుపునిచ్చారు. అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆద్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న శిబిరాన్ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, వృద్ధులకు ఎంపిక కోసం చేస్తున్న ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, వయో వృద్ధులు ఉపకరణాలు, సహాయక పరికరాల గుర్తింపు కోసము క్యాంపులు నిర్వహిస్తున్నారని వివరించారు. అర్హులందరూ పాల్గొనాలని సూచించారు. అర్హులకు పరికరాలు అందిస్తున్న అలింకో బాధ్యులను అభినందించారు.

# జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**
- **రైతుల ప్రయోజనాల దృష్ట్యా బంద్‌లో ఎవరూ పాల్గొనరాదు**

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 4**

కొత్తగూడెం :జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిసిఐ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో



ఉంచుకుని మిల్లులను యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 రకాల సమస్యలు లేకపోవడంతో, బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, పత్తి కొనుగోలు ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు పత్తి తేమ శాతం 12% మించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తేమ శాతం పై రైతులకు అవగాహన కల్పించి, పత్తి నాణ్యతను కాపాడే విధంగా సూచనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు.

# అధికలోడ్ తో ప్రమాదకరంగా వెళ్తున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకోవాలి

- **ప్రమాదాలు జరిగితేనే అధికారులు మేల్కొంటారా?**
- **సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**
- **రవాణా శాఖ సూపరిండెంట్కు సీపీఎం ప్రతినిధి బృందం వినతిపత్రం**

**తెలుగు వెలుగు/నవంబర్ 4. కె. యాదయ్య**

సంగారెడ్డి జిల్లాలో అధిక లోడ్ తో వెళు_న్న భారీ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, దుమ్ము ధూళితో నిత్యం ప్రమాదాలే జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈరోజు కందిలోని ఆర్టీఏ కార్యాలయంలో సూపరిండెంట్ శ్రీకాంత్ కు సీపీఎం ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ జిల్లాలో 131 క్వారీలు, 178 క్రషర్ల ద్వారా వేలాది వాహనాల ద్వారా రోజుకు హైదరాబాద్ పాటు వివిధ ప్రాంతాలకు కంకర, రాతిపొడి, చిప్స్ తరలిస్తున్నారన్నారు. నిబంధనలకు విరద్ధంగా భారీ వాహణాల్లో తరలించడం వల్ల జిల్లాలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అనేక రోడ్లు



పాడవుతున్నాయి, దుమ్మిదూలీతో ప్రజల అనారోగ్యాలు పాడవుతున్నాయన్నారు. లక్డారంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు నిత్యం ఏ ప్రమాదం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ ప్రణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నారన్నారు.

# బిజెపి నాయకులు ప్రభుత్వ పాఠశాలలో సైకిళ్ల పంపిణీ

**తెలుగు వెలుగు : ఇల్లంతకుంట ప్రతినిధి**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎంఈఓ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ ఇల్లంతకుంట మరియు జడ్పీహెచ్ఎస్ అనంతరం సంబంధించిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బండి సంజయ్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా ఇస్తున్న మన మోడీ కానుక సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఈవో లక్ష్మీరాజం గారు, ఎంపీడీవో శశికళ గారు, ఎస్సై సిరిసిల్ల అశోక్ గారు, సిపిడిఓ రోజా గారు , విశిష్ట అతిథి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి గారు, జడ్పిహెచ్ఎస్ ఇల్లంతకుంట ప్రధానోపాధ్యాయులు ప్రేమ లత గారు ,జడ్పీహెచ్ఎస్ అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి గారు, మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ వచ్చారు. ఈ



సందర్భంగా రెడ్డబోయిన గోపి గారు మాట్లాడుతూ మనలాగే పేదరికం నుంచి పేద విద్యార్థిగా ప్రస్థానం మొదలుపెట్టి హోం శాఖ సహాయ మంత్రి గా ఎదిగిన బండి సంజయ్ కుమార్ గారు పేద విద్యార్థులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో సైకిల్ పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టారని అన్నారు.

# వరిలో బాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా వాడకం పై క్షేత్ర దినోత్సవం

**తెలుగు వెలుగు : ఇల్లంతకుంట ప్రతినిధి**

తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (జిల్లా ఏరువాక కేంద్రం), కరీంనగర్ వారి ఆధ్వర్యంలో పొత్తూరుగ్రామము, ఇల్లంతకుంట, మండలం నందు వరిలో భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా మరియు



ఉపయోగాలు " తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కోఆర్డినేటర్ డా. హరికృష్ణ.బి. అధ్యక్షతన, పొత్తూరు గ్రామ ఆదర్శ రైతు కరుణాకర్ రెడ్డి వరి పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డా. హరికృష్ణ.బి. గారు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ, రైతులందరూ వరి పంటలో వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకుంటూ అధిక దిగుబడులు సాధించే దిశలో రాజన్న సిరిసిల్ల జిల్లా వరి రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించుకునేలా వరిలో భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా వాడడం వల్ల రసాయన ఎరువుల ఖర్చును తగ్గించుకోవచ్చు అని సూచించారు. అదేవిధంగా %రూదీ% వాడటం ద్వారా, పిలకల శాతం ఎక్కువగా రావడం, వేరు వ్యవస్థ దృఢంగా ఉండడం, చీడపీడల సమస్య తక్కువగా ఆశించడం ద్వారా వరిలో అధిక దిగుబడులు సాధిస్తారాని తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి రూ ఏడు లక్షల ఎల్ వో సి

**- ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు**

**తెలుగు వెలుగు,**

ఖిల్లా ఘణపురం మండలం మానాజీపేట గ్రామానికి చెందిన రాజేష్ రెండు సంవత్సరాల కుమారుడు అభిదేవ్ చెవిటి, మూగ ఉన్నాడని గుర్తించారు. ఈ క్రమంలో బాలుడికి చికిత్స



చేయించడం కోసం తమ ఆర్థిక పరిస్థితి సరిపోవడం లేదని మాకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించాలని కోరుతూ బాలుడి కుటుంబ సభ్యులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. బాలుడి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక దృష్టి సాధించిన ఎమ్మెల్యే ప్రభుత్వం నుంచి 7 లక్షల రూపాయల ఎల్ వో సి నీ మంజూరు చేయించారు. ఈ నేపద్యంలో మంజూరైన ఎల్ వో సి నీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ కుటుంబా ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తమ బిడ్డ ఆరోగ్య నిమిత్తం 7 లక్షల రూపాయల ఎల్ వో సి నీ మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మనాజిపేట మాజీ సర్పంచ్ సతీష్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

# జిల్లా అంగన్వాడి కోడిగుడ్ల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 4**

హుస్నాబాద్ పట్టణంలో అంగన్వాడీ కేంద్రాలకు జిల్లా అంగన్వాడి కోడిగుడ్ల కాంట్రాక్టర్ కుళ్లిపోయిన కోడిగుడ్లు పంపిణీ చేస్తూ నవజాతి శిశువులను, బాలింతలను, గర్భిణీ స్త్రీలను సరైన పౌష్టిక ఆహారం అందజేయక ఇబ్బందులు పెడుతున్నట్లు బాధితులు తెలియజేయడం జరిగింది. ఇట్టి



విషయంలో ఇక్కడ ఇట్టి అంగన్వాడి కేంద్రాలకు సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్న సదరు వ్యక్తిపై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని మాత శిశు సంక్షేమ శాఖ అధికారి జయప్రద హుస్నాబాద్ గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

# హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ఉదయం జరిగిన దుర్ఘటనలో వ్యక్తి దుర్మరణం చెందారు.

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 4**






హుస్నాబాద్ పట్టణంలోని 10వ వార్డ్ జ్యోతినగర్‌కు చెందిన పోగుల యాదగిరి (వయసు 50 సంవత్సరాలు పైబడి) ప్రతిరోజు మాదిరిగానే తన ఇంటి నుండి హోటల్కు వెళ్తుండగా ఈరోజు ఉదయం సుమారు 7 గంటల సమయంలో ప్రభుత్వ దవాఖాన ఎదుట వెనుక నుండి బొలెరో వ్యాన్ అతివేగంగా వచ్చి ఆయన సైకిల్‌ను ఢీకొట్టి సుమారు 30 అడుగుల దూరం వరకు ఈడ్చి కెళ్ళింది. దీంతో యాదగిరి తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ఎంజీఎం ఆసుపత్రికి తరలించే మార్గంలోనే ఆయన మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేశారు. యాదగిరి మరణంతో జ్యోతినగర్ ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది.

# ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ

- **పాలిటెక్నిక్ వసతి గృహ నిర్మాణాలకు(హైయ్యర్ ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ నుంచి)**
- **రూ .13.15 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ సర్కార్**
- **GO RT NO 169 జారీ**



**తెలుగు వెలుగ్ పెబ్బేర్ సెప్టెంబర్ 4**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విద్యాపత్తిగా పేరెన్నిక గల వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల కు సంబంధించి బాలుర,బాలికల వసతి గృహాల నిర్మాణాలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ . రూ 13.15 కోట్లు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన రేవంత్ సర్కార్ ఇప్పటికే విద్యార్థులకు కాస్మెటిక్స్ చార్జీలు పెంచి ఇవ్వడంతో పాటు, ప్రతి విద్యాలయానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలను అందిస్తూ వస్తుంది. ఈ క్రమంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో గల వసతి గృహానికి సంబంధించి బాలుర బాలికల నూతన వసతి గృహాల నిర్మాణాలకు నేడు నిధులు మంజూరు చేసిందన్నారు.

## చంద్రాపూర్ గ్రామ రహదారి దయనీయ స్థితి
## హెవీ వాహనాల రాకపోకతో ప్రజలకు ఇబ్బందులు

**తెలుగు వెలుగు/ నవంబర్ 04.**




సదాశివపేట మండలం:పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిసర ప్రాంతం, చంద్రాపూర్ గ్రామం వైపు వెళ్లే రహదారి ప్రస్తుతం దారుణ స్థితిలో ఉంది. ఈ రహదారిని ప్రతిరోజూ వందల సంఖ్యలో హెవీ వాహనాలు, లారీలు, ట్రక్కులు ఉపయోగిస్తున్నారు. పెన్నార్ కంపెనీ నుండి స్టీల్ మరియు మెటల్ స్ట్రక్చర్స్ తరలించే ట్రక్కులు తరచుగా ఈ మార్గంలో సంచరిస్తున్నాయి. రహదారి ఇప్పటికే దెబ్బతిన్న కారణంగా ఈ భారీ వాహనాల రాకపోకతో గుంతలు మరింత లోతుగా మారాయి. వర్షకాలంలో బురద, నీటి నిల్వల వల్ల ప్రజలు మరియు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజూ పెద్ద లారీలు వెళ్లడం వల్ల రోడ్ పూర్తిగా పాడైపోయింది.

## మాజీ మంత్రివర్యులు హరీష్ రావును కలిసిన కొండాపూర్ మాజీ జెడ్పీటీసి పాండురంగం.

**తెలుగు వెలుగు/నవంబర్ 4. జిల్లా**



కొండాపూర్ మండలం మాజీ జేపీటీసీ పాండురంగం ఆధ్వర్యంలో మల్లేపల్లి గ్రామ బీ.ఆర్.ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీశ్ రావు ను కలిశారు కార్యక్రమంలో చింత సాయినాథ్, పట్నం మాణిక్యం, పాండురంగం ( జేపీటీసీ కొండాపూర్), కొత్తగాడి నరేందర్ (డైరెక్టర్), జగదీశ్వర్ ( సర్పంచ్ మల్లేపల్లి), రాందాస్ ( ఎంపీటీసీ మల్లేపల్లి), లింగారెడ్డి (బీ ర్ ఎస్ నాయకులు) ఫల్గొన్నారు మీ కృష్ణ మూర్తి (బీ ఆర్ ఎస్ యువనాయకులు - సంగారెడ్డి నియోజకవర్గం)(బీ.సీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)

## కిసాన్ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్‌గా మద్దిశెట్టి నియామకం

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 4**



భారతీయ యువసేవ సంఘం నుంచి,మద్దిశెట్టి సామేలు కి కిసాన్ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్‌గా అరుదైన అవకాశం లభించింది. ఈ నియామకం భారతీయ యువసేవ సంఘం జాతీయ అధ్యక్షులు జి. రోషన్ గుప్తా సూచనల మేరకు జరిగింది. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి చెందిన మద్దిశెట్టి కి ఈ గౌరవం దక్కడం రాష్ట్రానికి గర్వకారణం.

మద్దిశెట్టి

1. నేషనల్ ఫౌండర్ భరణి బాలకృష్ణన్,
2. నేషనల్ ప్రెసిడెంట్ రోషన్ గుప్తా
3. నేషనల్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ సౌరవ్ దాస్
4. నేషనల్ సెక్రటరీ షేక్ షావలి

మరియు మిగతా కోర్ కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భారతీయ యువసేవ సంఘం అనేది భారత ప్రభుత్వం హెూం మంత్రిత్వ శాఖ, గృహనిర్మాణ శాఖ, ఎమ్మ ఎస్ ఎం ఈ మీ వంటి శాఖలతో అనుబంధంగా పనిచేసే జాతీయ స్థాయి సంస్థ. ఇది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, సిద్ధాంతాలతో పని చేస్తూ దేశ యువతలో సేవా, జాతీయతా, వ్యవసాయ అభివృద్ధి భావాలను పెంపొందిస్తోంది.

## మన్మథ్ స్వామి (కపిల్ దార్ )ని దర్శించుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**తెలుగు వెలుగు, నవంబర్ 4**

%జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నిన్న నియోజకవర్గ పర్యటన ముగించుకున్న అనంతరం తన అనుచరులతో కలిసి మన్మథ్ స్వామి దర్శనానికి కపిల్ దార్ కు బయలుదేరారు..భక్తులతో కలిసి కపిల్ దార్ కు పాదయాత్రగా వెళు న్న సద్గురు సోమాయప్ప మార్గమధ్యలో కలిసి పూజలు నిర్వహించి సోమాయప్ప ఆశీర్వాదం తీసుకొని వారితో కలిసి కొద్ది దూరం పాదయాత్రలో పాల్గొన్నారు..అనంతరం కపిల్ దార్ కు చేరుకొని మన్మథ్ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి

**- ఏఐటియుసి డిమాండ్**

**తెలుగు వెలుగు నర్సంపేట**


చెన్నారావుపేట: రాష్ట్ర వ్యాప్తంగా హమాలీ కార్మికులు చేస్తున్న ఎగుమతి దిగుమతుల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి సేస్ ల రూపంలో కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న వీరి సంక్షేమ కోసం ప్రభుత్వం నయా పైసా ఖర్చు చేయడం లేదు. అందుకే హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి ఆదుకోవాలని వ్యవసాయ గ్రేన్ మార్కెట్ హమాలీ సంఘం అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. ఏఐటీయూసీ 106 సంవత్సరాల వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం మండల పరిధిలో మండల హమాలి సంఘం ఆధ్వర్యంలో ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..1920 అక్టోబర్ 31 బొంబాయి నగరంలో ఏఐటీయూసీ అవతరించిందని పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొదటి సంఘం ఏఐటీయూసీ అన్నారు. ఎర్రజెండా కార్మికులకు ఎల్లవేళల అండగా ఉంటూ వారి హక్కుల కొరకు పోరాటం చేస్తున్న సంఘం ఏఐటీయూసీ అన్నారు. సిమెంటు, ఐరన్ ఇతర షాపులలో హమాలి కార్మికులుగా పనిచేస్తూ, ఎలాంటి హక్కులు లేకుండా, రోజుకు 10 నుండి 12 గంటలు పని




పనిచేస్తున్నారు. హమాలీలు నిత్యం బరువులు మేయడం వలన శరీరం బండ పారిపోతుందని నడుములు వంగిపోయి , నరాలు సచ్చుబడి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దుమ్ము, ధూళి, గాలి, వెలుతురు లేకుండా పని చేయడం వలన ఊపిరితిత్తులుఊపిరితిత్తుల జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు. పని చేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేకమంది రాయలపాలై కాళ్లు చేతులు విరిగి మంచాలకు పరిమితమైన హమాలీల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వీరు పని చేసే పని ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. కాని వీరి సంక్షేమాన్ని మాత్రం పాలకులు విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు వీరి కోసం భవన నిర్మాణ కార్మికుల తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వీరి సంక్షేమం కోసం పని చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**




అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐజాక్, జనరల్ సెక్రటరీ అజయ్ నేతృత్వంలోని జూనియర్ డాక్టర్ల బృందం, మంగళవారం మంత్రిని ఆయన నివాసంలో కలిశారు
మెడికల్ పీజీ మేనేజ్‌మెంట్ కోటాలో 85 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని జూడాలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ దశాబ్దకాల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో స్థానిక డాక్టర్లకు పీజీ సీట్లు పొందే అవకాశాలు పెరుగుతాయని, తద్వారా రాష్ట్రంలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగుతుందని జూడాలు తెలిపారు.

## పది సంవత్సరాల కృషి మూలంగానే పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు..

**అతి త్వరలో శాశ్వత ప్రాతిపాదికన పాలిటెక్నిక్ కళాశాల భవనం**

**పటాన్చెరు. నవంబర్ 04(తెలుగు వెలుగు)**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని



మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పటాన్చెరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, దిశా నిర్దేశం చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరులో విద్యార్థులకు, నిరుద్యోగులకు మెరుగైన ఉపాధి అవకాశాల కోసం పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని గత 12 సంవత్సరాలుగా కృషి చేయడం మూలంగానే నేడు కళాశాల ఏర్పాటు అయ్యిందని తెలిపారు. నూతనంగా ఏర్పాటైన కళాశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్ తో పాటు సరిపడా సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. కళాశాలకు శాశ్వత ప్రతిపాదికన భవనం ఏర్పాటు చేసేందుకు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం పరిధిలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించబోతున్నట్లు తెలిపారు.

## వరస తుపానులతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 4**

జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి వరుస తుఫాన్ లతో రైతుల పరిస్థితి ఆగమాగం అవుతున్నది ఆరుగాలం కష్టపడి పంటలు పండించి దేశానికి అన్నం పెట్టె రైతులు నేడు దిక్కుతోచని పరిస్థితిలో ఆకాశానికి చిల్లులు పడ్డాయా అన్నట్టుగా ఆకాశం వైపు చూస్తూ ఎడతెరిపిలేని వర్షాలకు సర్వం కోల్పోయి ఏమి లేని అనాధగా మారే పరిస్థితి ఏర్పడుతుంది చేతికందే పంటలు నీళ్లపాలు, గూడు నేలమట్టం,మనుషులు, పాడిపశువులు వాగులపాలు, ఒకటో రెండో మిగిలిన పశువులకు గడ్డికొరత,పశువులు ఎలా బ్రతికాలి మనుషులు ఎలా బ్రతకాలి ఇన్ని నష్టాలు జరిగాయి కాబట్టి ప్రభుత్వాలు స్పందించి వెంటనే జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులను, నిలువ నీడ లేని ప్రజలను పశువులను కాపాడడం కోసం పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించాలి పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ పార్టీ నాయకులు తెలంగాణ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు



## రోగులకు, విద్యార్థులకు పండ్లు, ఫ్రూటీ బాటిల్స్ పంపిణీ..

**తెలుగు వెలుగు కొమురం భీం రోడ్డ శంకర్ నవంబర్:04**



కెరమెరి: సాకడ(శ్యాంరావు గూడ) గ్రామ వాస్తవ్యులు, గ్రామ పెద్దలు కీ,,శే,, పెందోర్ శ్యాంరావు పటేల్, 3వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కెరమెరి మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు మరియు సాకడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో పండ్లు, ఫ్రూటీ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కెరమెరి ఎస్సై మధుకర్, హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనియమన్నారు. యువత సమాజ సేవా చేయడానికి ముందుకు రావాలని సూచించారు.

## అరోమా కాఫీ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**తెలుగు వెలుగు కల్లూరు ప్రతినిధి గౌతమ్**



కల్లూరు మున్సిపాలిటీ మెయిన్ రోడ్ లో చంద్రుపట్ల రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన అరోమా కాఫీ షాపును సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మంగళవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాఫీ షాప్ యాజమాన్యాన్ని అభినందించి, వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు .ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ మండల ప్రజలు కొరకు రుచికరమైన టీ ,కాఫీ అందించాలనే ఉద్దేశంతో ఈ షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని, నవంబర్ 5వ తారీఖు నుండి షాప్ లో అన్ని రకాల టీ, కాఫీ ,లెమన్, గ్రీన్ టీ ,అల్లం బెల్లం టీ మొదలైనవి అందుబాటులో ఉంటాయని మండల ప్రజలు వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు, విద్యార్థులకు పండ్లు, ఫ్రూటీ బాటిల్స్ పంపిణీ..

**తెలుగు వెలుగు రిపోర్టర్ రోడ్డ శంకర్ నవంబర్:04**



కెరమెరి: సాకడ(శ్యాంరావు గూడ) గ్రామ వాస్తవ్యులు, గ్రామ పెద్దలు కీ,,శే,, పెందోర్ శ్యాంరావు పటేల్, 3వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కెరమెరి మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు మరియు సాకడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో పండ్లు, ఫ్రూటీ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కెరమెరి ఎస్సై మధుకర్, హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనియమన్నారు. యువత సమాజ సేవా చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి వ్యవస్థాపకులు పెందోర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, మాజీ ఎంపీటీసీ ఇఫ్తేకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెందోర్ ఆనందరావు, బీజేపీ మండల అధ్యక్షుడు సెడ్మకి తుకారాం, సీఐటియు కన్వీనర్ కుటికెల ఆనందరావు, ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు వెంకటేశ్, సేవా సమితి సభ్యులు కుంరం దేవేందర్, కుంరం దిందర్, రాంచందర్, ప్రకాష్ వాసకే, ముజ్జు, రాందాష్, గాయక్వాడ్ రాజేష్, ప్రభాస్, తుకారాం తదితరులు ఉన్నారు.

## యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి'

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**




యువత ఉపాధితో పాటు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆడిటోరియంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. యువకులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని చెప్పారు. యువత బెట్టింగ్, ఆన్ లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం నవంబర్ 05 2025

# కామారెడ్డి జిల్లా కేంద్రంగా గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

**తెలుగు వెలుగు, నవంబర్ 4**





గంజాయి వాడకం పట్టణాల నుంచి పల్లెలకు కూడా పాకింది. యువతనే లక్ష్యంగా చేసుకున్న విక్రయదారులు సిగరెట్లలో నింపి విక్రయించడం అనే నయా ట్రెండ్‌ను అనుసరిస్తున్నారు. రైల్వే మార్గం, జాతీయ రహదారి 44 వంటి మార్గాలు ఉండడం వల్ల కామారెడ్డి గంజాయి విక్రయాలకు కేంద్ర బిందువుగా మారిందని తెలుస్తోంది. పాన్ షాపులు, ఇతర కిరాణా షాపుల ద్వారా ఈ దందా గుట్టుగా సాగుతోంది. ముఖ్యంగా రెగ్యులర్ కస్టమర్లకే విక్రయిస్తున్నారు. గంజాయికి అలవాటు పడుతున్న యువత తమ ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటుండగా, తల్లిదండ్రుల అజమాయిషీ లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. గంజాయి దందా జోరుగా సాగుతున్నా పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు నిఘా పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు వెంటనే స్పందించి, ఈ అక్రమ వ్యాపారంపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.గతంలో పట్టణాలకే పరిమితమైన గంజాయి వాసన నేడు పల్లెలకు పాకింది. యువతనే టార్గెట్‌గా చేసుకున్న గంజాయి విక్రయదారులు నయా ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు. గతంలో గంజాయి ప్యాకెట్లుగా చేసి విక్రయించే వ్యాపారులు ప్రస్తుతం సిగరెట్లలోని పొగాకును తీసివేసి అందులో గంజాయిని నింపి యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఇతర మార్గాల్లో గంజాయిని విక్రయిస్తే దొరికిపోతున్నామనే భావనతో విక్రయదారులు నయా ట్రెండ్‌న

# "కామారెడ్డి పట్టణంలో అక్రమంగా దాచిన డిఫెన్స్ మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు.



**తెలుగు వెలుగు, నవంబర్ 4**

ఈ సందర్భంగా ఎక్సైజ్ సంపద కృష్ణ మాట్లాడుతూ.. వారి దగ్గర నుండి 17 మద్యం సీసాలను సీజ్ చేశారు. నిందితులు యాదగిరి, సుధాకర్?లను అదుపులోకి తీసుకున్నారు.డిఫెన్స్ మద్యం కలిగి ఉండటం చట్టరీత్యా నేరమన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై విక్రమ్, సిబ్బంది దేవ కుమార్, శ్రీరాగ, రమ, భాస్కర్, ఆంజనేయులు పాల్గొన్నారు

# కామారెడ్డి పట్టణంలో దొంగలు మరోసారి రెచ్చిపోయారు.

**తెలుగు వెలుగు, నవంబర్ 4**



పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న దేవునిపల్లిలో భారీ చోరీకి పాల్పడి పోలీసులకు సవాల్ విసిరారు. దేవునిపల్లి గ్రామంలోని మెడికల్ కళాశాల సమీపంలో గల వినాయక నగర్?లో జరిగిన చోరీ మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది.కాలనీలో నివాసముండే చంద్రమోహన్ రెడ్డి ఇంట్లో ఏకంగా 6.5 తులాల బంగారం, 2.5 కిలోల వెండి ఆభరణాలు, సుమారు రూ.2.5 లక్షల నగదు దుండగులు ఎత్తుకెళ్లారు. రెండు రోజుల క్రితం బంధువుల ఇంటికి వెళ్లిన చంద్రమోహన్ కుటుంబ సభ్యులు ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉంది. అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా బెడ్ రూంలో ఉన్న బీరువా తాళం పగులగొట్టి మంచంపై వస్తువులు చిందరవందరగా పడి ఉండడాన్ని గమనించి చోరీ జరిగిన విషయాన్ని పోలీసులకు చేరవేశాడు. దాంతో దేవునిపల్లి ఎస్సై భువనేశ్వర్ . ఘటనాస్థలికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు

# ఇళ్లలో చోరీలు ప్రజలకు ఎస్ఐ హెచ్చరిక

**తెలుగు వెలుగు, నవంబర్ 4**




మాచారెడ్డి .పాల్వంచ మండలాల పరిధిలో ఇటీవల వరుసగా ఇండ్లలో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అనిల్ మంగళవారం సూచించారు ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లేటప్పుడు బంగారం. డబ్బులు. ఇంట్లో ఉంచకుండా సురక్షిత ప్రదేశాల్లో లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు .అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు .

# పోక్సో చట్టం అమలులో పాఠశాలల పాత్ర కీలకం

- జువైనల్ జస్టిస్ బోర్డు, సైబర్ క్రైమ్‌లపై ప్రత్యేక దిశానిర్దేశం
- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్




**తెలుగు వెలుగు, నవంబర్ 4**

పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించడంలో పోక్సో చట్టం అమలు కీలకమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయన దిశానిర్దేశం చేశారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో మాట్లాడుతూ జడ్జి వెంకటేష్, విద్యార్థుల భద్రత, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు.పోక్సో చట్టం, జువైనల్ జస్టిస్ చట్టం–2015 అంశాలపై అవగాహన కల్పిస్తూ, "నేరానికి పాల్పడినవారు 18 ఏళ్లలోపు పిల్లలైతే, వారిని పిల్లల స్నేహపూర్వక వాతావరణంలో విచారించాల్సిన బాధ్యత జువైనల్ జస్టిస్ బోర్డుపై ఉంటుంది. ఈ ప్రక్రియలో పాఠశాలలు తప్పనిసరిగా సహకరించాలి" అని సూచించారు.డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ క్రైమ్‌ల నియంత్రణలో పాఠశాలల పాత్ర కూడా అత్యంత ముఖ్యమని ఆయన హెచ్చరించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా సైబర్ బెదిరింపులు, నకిలీ ప్రొఫైల్ మోసాలపై విద్యార్థులకు క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి పాఠశాలలో పిల్లలు భయపడకుండా ఫిర్యాదు చేయగల సౌకర్యం ఏర్పాటు చేయాలని, న్యాయ సహాయం అవసరమైతే టోల్‌ఫ్రీ నంబర్ 15100 ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. "ఉచిత న్యాయ సహాయం అందించడానికి మా సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది" అని చెప్పారు.పిల్లల రక్షణలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా సమానంగా భాగస్వాములు కావాలని, పేరెంట్స్ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య, లీగల్ ఎయిడ్ డిప్యూటీ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్ తణుకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు ఏ. కిరణ్ కుమార్, డీసీఇబి సెక్రటరీ భగవంతయ్య, ప్లానింగ్ కోఆర్డినేటర్ మీలుకూరి శ్రీనివాస్, క్వాలిటీ కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి, జి.ఇ.సి.ఓ కృపరాణి, కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఆంజనేయులు, డి.యస్.ఓ జయపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్, కేజీబీవీ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# రాజంపేట PS లిమిట్స్ ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ లో ప్రేమలు మోసాలు,బాల్య వివాహాలు,యువత పెడదారి మానవ అక్రమ రవాణా మాదక ద్రవ్యలపై అవగాహన కార్యక్రమం

**తెలుగు వెలుగు, నవంబర్ 4**





గౌరవనీయులు కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ .రాజేష్ చంద్ర.గారి ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందంచే అవగాహనా గౌరవ రాజంపేట సబ్- ఇన్స్పెక్టర్ శ్రీ.రాజు గారి చూచన మేరకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది సైబర్ నేరాలపై .ప్రవీణ్ గారు అవగాహనా కల్పించారు టోల్ ఫ్రీ No.1930 కామారెడ్డి షి టీమ్స్ సభ్యులు .సౌజన్య అవగాహన కల్పించారు షి టీమ్స్ No. No.8712686094 అత్యవసర సమయంలో DAIL100 కాల్ చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్,మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు బాల్య వివాహాలు మరియు చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలుపై భరోస టీమ్ అవగాహన కల్పించారు అదేవిదంగా లి సేల్ ఫోన్స్ యూట్యూబ్.ఇన్స్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి. PC.U.సాయిలు పాటలు మాటల ద్వారా విద్యార్థినికు అర్థమయ్యే విధంగా వివరించి కార్యక్రమం విజవంతం చేయడమైనది ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ విజయలక్ష్మి మేడం గారు PC K.రాజేష్ గారు మరియు టీచర్స్ స్టాఫ్ పాల్గొన్నారు ధన్యవాదములు సార్

# బహరేన్‌లో మృతి చెందిన శ్రీపాద నరేష్ అంత్యక్రియలకు ఏర్పాట్లు

- బహరేన్‌లోనే అంత్యక్రియలకు మృతుడి భార్య అఫిడవిట్ సమర్పణ
- సీఎం ప్రవాసీ ప్రజావాణి వద్ద కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ చొరవ



**తెలుగు వెలుగు, నవంబర్ 4**

జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలంకు చెందిన గల్ఫ్ కార్మికుడు శ్రీపాద నరేష్ ఐదేళ్ల క్రితం బహరేన్‌లో మృతి చెందగా, ఆయన మృతదేహం ఇప్పటివరకు స్థానిక శవాగారంలోనే ఉంది. మృతదేహాన్ని భారత్‌కు రవాణా చేయడం సాధ్యం కాదని బహరేన్‌లోని భారత రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.దీంతో బహరేన్‌లోనే అంత్యక్రియలు జరపడానికి మృతుడి భార్య శ్రీపాద లత (మునికోట నాగమణి) అఫిడవిట్‌పై సంతకం చేసి, నిరభ్యంతర పత్రాన్ని సమర్పించారు.తదుపరి చర్యల కోసం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, మృతుడి సోదరుడు ఆనంద్‌తో కలిసి సీఎం ప్రవాసీ ప్రజావాణి కార్యాలయాన్ని సందర్శించారు. నోటరీ అఫిడవిట్‌ను ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డి, ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డికి అందజేశారు.ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం, బహరేన్‌లోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి అక్కడే అంత్యక్రియలు జరిగేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.మృతుడి సోదరుడు ధర్మపురి ఆనంద్ బహరేన్ వెళ్ళి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై కమిటీ సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సామాజిక సేవకులు మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఇక బహరేన్‌లోని సామాజిక కార్యకర్తలు డి.వి. శివకుమార్, కోటగిరి నవీన్ కుమార్, నోముల మురళి భారత రాయబార కార్యాలయంతో కలిసి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు జరగేందుకు కృషి చేస్తున్నారు.

# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి - కలెక్టర్ పమేలా సత్పతి

**తెలుగు వెలుగు, నవంబర్ 4**






రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నవంబర్ 7న శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీసీపీ వెంకటరామిరెడ్డి, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాలని, బందోబస్తు ఏర్పాట్లలో సమయపాలనతో వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖకు, మెడికల్ టీం, 108, 104 అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని వైద్యశాఖకు ఆదేశించారు. అలాగే తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లను మున్సిపల్ శాఖ తక్షణం పూర్తి చేయాలని సూచించారు.అదే విధంగా డయాస్, స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, పార్కింగ్, సెక్యూరిటీ తదితర అంశాలను పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలో ఐడెంటిటీ కార్డులు కలిగిన వారినే లోపలికి అనుమతించాలని, భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని సూచించారు.శాతవాహన యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ... నవంబర్ 7న ఉదయం 10 గంటలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్నాతకోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ బీ.జే. రావు కూడా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. అనంతరం గవర్నర్ ప్రసంగం, సెమినార్ హాల్ ప్రారంభోత్సవం ఉంటుందని వివరించారు.సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఏసీపీలు, పోలీస్, విద్య, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం: అదనపు కలెక్టర్

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**



క్రీడలతోనే శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలుగుతుందని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా యువజన క్రీడాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి ప్రేమ పెళ్లి.. అబ్బాయి ఇంటికి నిప్పు


**తెలుగు వెలుగు/నవంబర్ 4.**



సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మం.లో ప్రేమ పెళ్లి చేసుకున్నారని యువతి కుటుంబీకులు దారుణానికి ఒడిగట్టారు. కొద్దీ రోజుల క్రితం విఠల్ కూతురు అదే గ్రామ వాసి రాధాకృష్ణను పెళ్లి చేసుకుంది. అదిఇష్టం లేని యువతి తండ్రి, కొడుకుతో కలిసి యువకుడిని, అతడి తండ్రిపై దాడి చేసి ఇంటికి నిప్పుపెట్టారు. స్థానికుల సమాచారం మేరకు ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. యువకుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సులభమైన పద్దతిలో బోధన చేయాలి: డీఈఓ

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**



పటాన్ చెరులోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థులు చదువుతున్న తీరును, ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాలను చదివించారు. డీఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధన చేయాలని సూచించారు. డీఈఓ వెంట ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు పంపిణీ

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**



తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు పుల్కల్ మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, రామచందర్ రెడ్డి, గోవర్ధన్, బోయిన్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, అంజయ్య, దుర్గయ్య, సాయిలు, లింగం ఆత్మ కమిటీ డైరెక్టర్, మండల అధ్యక్షుడు ఇమ్రాన్, నాయకులు, రామకృష్ణారెడ్డి, సింగూర్ శ్రీనివాస్, గణపతి, దామోదర్, జాయిద్, వీరేశం, మేతరి శ్రీనివాస్, పాల్గొన్నారు

## తడి హిప్పర్గ లో రేషన్ బియ్యం, చేతి సంచులు పంపిణీ

**తెలుగు వెలుగు. 4 నవంబర్**



కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల్ తడి హిప్పర్గ గ్రామంలోనీ రేషన్ దుకాణంలో బియ్యంతో పాటు, చేతి సంచులను డీలర్ స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం రేషన్ డీలర్. వామన్రావు సూర్యవంశీ.మాట్లాడుతూ.... సన్న బియ్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న చేతి సంచులు/ ఇందిరమ్మ బస్తాలు సైతం అందజేస్తున్నట్లు తెలిపారు. రేషన్ దుకాణానికి చేతి సంచులు వచ్చాయని తెలిపారు. ప్రతి రేషన్ కార్డు దారునికి సరిపోయే చేతి సంచులు.వచ్చాయని తెలిపారు. అనంతరంకాంగ్రెస్ యువజన నాయకులు సురేష్ మాట్లాడుతూ.... ఆ సంచులపై మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యంత్రి బట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ముద్రించి ఉన్నాయని తెలిపారు.

## ప్రమాద హెచ్చరికలు తెలపని అధికారులు
## వాగులో చిక్కుకపోయిన ట్రాక్టర్

**తెలుగు వెలుగు. మద్నూర్ ప్రతినిధి.**



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని కౌలాస్ నాలా ప్రాజెక్ట్ అధికారుల పనితీరు ఇష్ట రీతిన వరద గేట్లు వదలడం వల్ల బిచ్కుంద మండలంలోని చిన్నదేవాడ వాగు వద్ద నది అవతల నుండి వడ్లు తీసుకొస్తున్న ట్రాక్టర్ చిన్న దేవాడ వాగులో చిక్కుకుపోయినది ఎలాంటి ప్రమాద హెచ్చరికలు ఇవ్వకుండా ఈ విధంగా గేట్లు వదలడం ఎంతవరకు సమంజసం స్థానికులు వాపోయారు. కౌలాస్ నాలా ప్రాజెక్టు అధికారులు మొద్దు నిద్ర వదిలి ప్రజల గురించి ఆలోచించి పని చేయాలని రేపు ఆ రైతుకు జరిగిన నష్టానికి కౌలాస్ నాలా ప్రాజెక్ట్ అధికారులు బాధ్యత వహించాలి అని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలింశీలన

**– ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి ఎంపీ ఓ వెంకట్ రెడ్డి**

**నవంబర్ 04 తెలుగు వెలుగు**

:- పుల్కల్ మండల పరిధిలోని మిన్పూర్ గ్రామంలో ఇటీవల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన లబ్ధిదారులు అట్టి పనుల నిర్మాణాలు త్వరితగ దిన పూర్తి చేయాలని ఎంపీ ఓ వెంకట్ రెడ్డి అన్నారు, మంగళవారం నాడు ఇందిరమ్మఇళ్లను మిన్ పూర్ లో ఆయన పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేసి అట్టి పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే పొందాలని ఆయన అన్నారు, అంతేకాకుండా నిర్మాణాల్లో పాటిస్తున్న పలు రకాల వస్తువులు నాణ్యతతో కూడిన వస్తువులుగా ఉండాలని ఆయన అన్నారు ఇకముందు రెండో విడత లో ఇందిరమ్మ ఇల్లు రాణి లబ్ధిదారులకు అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు కావున గ్రామంలో ఎవరైనా నిరుపేదలు ఉంటే ఇల్లు కట్టుకునే స్తోమత ఉంటే వారు వెంటనే మండల కార్యాలయంలో దరఖాస్తు పెట్టుకోవాలన్నారు అట్టి



దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు కావున ఈ అవకాశాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు ఇప్పటికే మండలంలో సుమారు 80 శాతం పనులు పూర్తి అయ్యాయని వాడికి సంబంధించిన బిల్లులు కూడా అందజేయడం జరిగిందన్నారు కావున లబ్ధిదారులు ఎవరు కూడా బిల్లుల కోసం నిరాశలు చెందవద్దన్నారు పనులు పూర్తి అయిన వెంటనే సకాలంలో బిల్లులు చెల్లిస్తామన్నారు కావున ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని సొంతగృహాలను నిర్మించుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రావణి కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నే సాయిలు, కట్లే సోమయ్య, ఇటిక్యాల నర్సింలు, ఇందూర్ విట్టల్, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## చామనపల్లి పాఠశాలలో స్వచ్ఛ నీటి ప్లాంట్ ప్రారంభం.

**– విమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సౌజన్యం.**

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 04**




స్విట్జర్లాండ్‌కు చెందిన ఎఫ్డిఎంఎఫ్ సంస్థ సౌజన్యంతో, విమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చామనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆర్.ఓ. ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి జమున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా స్వచ్ఛమైన తాగునీటి కోసం ఈ ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్, ఉపాధ్యాయులు బుర్ర నాగరాజు, శ్రీనివాస్, రమాదేవి తదితరులు జమునకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మెడికల్ సీటు సాధించిన మహాలక్ష్మికి సన్మానం

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 04**



మిత్ర ప్రింటర్స్, శాస్త్రీరోడ్‌కు చెందిన శ్రీరాముల మహేష్ కుమార్తె మహాలక్ష్మి ఎం.బి.బి. ఎస్ కోర్సులో ఫ్రీ సీటు సాధించడంతో కరీంనగర్ ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తరపున మహాలక్ష్మికి ప్రోత్సాహకంగా రూ. 5,000/-బహుమతిగా అందజేశారు. మహాలక్ష్మి ఉన్నత విద్యల్లో మరింత రాణించాలని పాల్గొన్న వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నలువాల ప్రకాష్ పటేల్, ప్రధాన కార్యదర్శి బండారి నరేందర్ ముదిరాజు,కోశాధికారి కొండపల్లి శ్రవణ్ రావు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మేడారం చుట్టుపక్కల గ్రామాల సమస్యలు పరిష్కారం కోసం మేడారంలో నవంబర్ 6 జరుగు ధర్నాను జయప్రదం చేయండి.

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి, రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్**



తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 21, 22 తేదీలలో మేడారం జాతర సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సర్వే చేయడం జరిగింది ఈ సర్వేలో భాగంగా అనేక సమస్యలు మా సంఘం వెలుగులోకి వచ్చాయి ఈ సమస్యలు పరిష్కరించాలని మేడారంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ మేడారం జాతర సందర్భంగా రెండవ పంట వేసుకోవద్దని అధికారులు ప్రభుత్వం రైతులకు చెబుతున్నారు గాని నష్టపరిహారం మాత్రం ఇవ్వడం లేదు, పంట నష్టపోయే ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి నిర్దిష్టంగా శాశ్వత తరహాలో నష్టపరిహారం ఇవ్వాలని మేడారం జాతరలో శాశ్వత బస్టాండ్ ను ఏర్పాటు చేయాలని, మేడారంలో 24 గంటల వైద్య సదుపాయం అందించాలని జాతర తర్వాత కూడా రద్దీగా ఉండే ప్రాంతాలలో శాశ్వతమైన టాయిలెట్స్ నిర్మించాలని అదేవిధంగా చుట్టుపక్కన ఉన్న గ్రామాలలో కూడా అభివృద్ధి చేయాలని, తాత్కాలికమైన పనులు నాసిరకమైన పనులు కాకుండా శాశ్వతమైన నాణ్యమైన పనులు చేయాలని మేడారం జాతరకు 300 కోట్లు కేటాయించాలని, జాతర తర్వాత పారిశుద్ధ్య పనులు సత్వరతగా చేయాలని అని అన్నారు

## మంత్రి ఇంటి ముందు ఎస్ఎఫ్ఐ ఆందోళన

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**



స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల చెల్లింపును డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని మంత్రి దామోదర రాజనర్సింహ నివాసం ముందు మంగళవారం ఆందోళన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం సరికాదని, బకాయిలు విడుదలయ్యే వరకు ఆందోళన కొనసాగుతుందని తెలిపారు

## పీఎంశ్రీ నిధుల వినియోగంపై అవగాహన

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**



సంగారెడ్డి జిల్లాలో పీఎం శ్రీ పథకానికి ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మంగళవారం హైదరాబాద్లోని కొమురం భీమ్ ఆదివాసీ భవనంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశానికి హాజరయ్యారు. పాఠశాలల నిర్వహణపై, పీఎం శ్రీ పథకం ద్వారా వచ్చే నిధుల వినియోగంపై హెచ్ఎంలకు అవగాహన కల్పించినట్లు జిల్లా సెక్టోరియల్ అధికారులు బాలయ్య, వెంకటేశం తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ సూసైడ్.. సీపీ సజ్జనార్ స్పందన

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**



ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనానికి బానిసై అప్పుల బాధ తాళలేక కానిస్టేబుల్ సందీప్ ఆత్మహత్య చేసుకున్న ఘటనపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. బెట్టింగ్పై అవగాహన కల్పించాల్సిన వ్యక్తి దానికే బానిసై ప్రాణాలు తీసుకోవడం బాధాకరమన్నారు. జీవితంలో ఒడుదొడుకులు సహజమని, కానీ సమస్యకు చావు పరిష్కారం కాదని సూచించారు.

## యస్ సి బాలుర వసతి గృహం విద్యార్థులకు స్వెటర్లు. బెడ్ షీట్లు పంపిణీ

**– పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ .ఎంపీడీవో ఆనంద్ మేరీ**

**నవంబర్ 04 తెలుగు వెలుగు ప్రతినిధి**



ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యానభ్యాసిస్తున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు వారికి కావలసిన దుస్తులను ఇతర వస్తువులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది దీంతోపాటు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులకు పుల్కల్ తాసిల్దార్ కృష్ణ ఎంపీడీవో ఆనంద్ మేరీ అట్టి హాస్టల్ విద్యార్థులకు స్వెటర్లు బెడ్ షీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఇక్కడ ఉన్న ప్రభుత్వ వసతి గృహంలో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు అంతేకాకుండా వారి ఆరోగ్యాలను ఎప్పటికప్పుడు పరీక్షించి రోగాల బారిన పడకుండా అట్టి హాస్టల్ వార్డెన్ దత్తు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు కావున గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో చేర్పించి వారి పిల్లలను ఉన్నత శిఖరాలకు చేరేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు అంతేకాకుండా విద్యార్థులకు అనునిత్యం చదువుతోపాటు వివిధ రకాల క్రీడల్లో సైతం ఇట్టి హాస్టల్ విద్యార్థులు ముందంజలో ఉండడం ఎంతగానో హర్షించదగ్గ విషయమని వారు అన్నారు

## 14 టిప్పర్లు స్వాధీనం

**తెలుగు వెలుగు / నవంబర్ 4**



పటాన్ చెరు మండలం ముత్తంగి వద్ద మంగళవారం ఎంబీఏ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 14 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్లు తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధన ప్రకారమే నడపాలని ఆయన సూచించారు.

# రెండు రోజుల్లో పంట నష్టం అంచనా నివేదిక అందజేయాలి

» పీ.ఆర్, ఆర్ & బి రోడ్లకు వారం రోజుల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి
» ధాన్యం కొట్టుకుపోయిన రైతులకు కూడా పంట నష్టపరిహారం అందజేయాలి
» పశువులు కోల్పోయిన వారికీ, ఇల్లు కోల్పోయిన వారికీ వెంటనే నష్ట పరిహారం అందజేయాలి
» ఇండ్లు దెబ్బతిన్న బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



తెలుగు వెలుగు.చీఫ్ బ్యూరో, నవంబర్ 4

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చేపట్టిన సర్వేను త్వరగా పూర్తి చేసి నివేదిక అందజేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హన్మకొండలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగర్, వేలేరు మండలాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరిగిన నష్టాల మీద శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మసాగర్, వేలేరు మండలాల్లో భారీ వర్షాలతో వివిధ పంటలు, పశు సంపద , రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్న వివరాలను, ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు, పంట నష్ట వివరాల నమోదు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. చేయాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. భారీ వర్షాలతో నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నందున ధర్మసాగర్ రిజర్వయర్ గేట్స్ ఎత్తాలాన్నారు. భారీ వర్షాలు మరో రెండు రోజులపాటు ఉన్నందున సాగునీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు చేపట్టాలన్నారు. క్లౌడ్ బరస్ట్ వరంగల్ లోనే చూపిస్తున్నందున రిజర్వాయర్ గేట్స్ నుండి నీటి విడుదల చేయాలన్నారు. పంటల నష్టం వివరాలను రైతులకు ఇబ్బందులు కలగకుండా నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల పరిస్థితి అధ్వానంగా మారిపోయిందని, నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా లిబరల్ గా పంట నష్ట వివరాలు నమోదు చేయాలనితెలిపారు. పలు గ్రామాలలో రైతులు ఆరబోసిన ధాన్యము కొట్టుకుపోయిందని, అలాగే తడిసిన ధాన్యము ని బాయిల్డ్ మిల్లులకు తరలించాలన్నారు. వర్షాలు ఉన్నందున వెంటనే కొనుగోలు చేయాలని డీఆర్డీవొ మేన శ్రీను ను ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన వారిని వెంటనే ఆదుకునేందుకు ప్రతిపాదనలు అందజేయాలన్నారు. రెండు మండలాల్లో ఇండ్లు కోల్పోయిన బాధితులకు అర్హతల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని, వెంటనే ప్రతిపాదనలు అందించాలని అధికారులకు సూచించారు. పంట నష్టం సర్వే మూడు రోజుల్లో పూర్తి చేయాలని, ధాన్యం కొట్టుకుపోయిన రైతులకు పంట నష్టం కింద పరిహారం అందించేందుకు వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు. నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా వ్యవసాయ అధికారులు సర్వే చేయాలన్నారు. ధర్మసాగర్, వేలేరు మండలాల్లో దెబ్బతిన్న రోడ్లను వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ చర్యలలో భాగంగా మరమ్మతులు చెప్పటాలన్నారు. రోడ్ల పై ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఉనికిచర్ల నుండి రాపాకపల్లి వరకూ రోడ్డు బాగా లేదని దాన్ని బాగు చేయాలన్నారు. ప్రతిసారి సమస్య ఎదురవుతున్న పరిస్థితుల కారణంగా దేవునూరు లో లెవెల్ కాజ్ ను హై లెవెల్ కాజ్ గా చేస్తే ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. వాగు కు హద్దులు నిర్ణయించివెడల్పు చేయాలని అన్నారు. దెబ్బతిన్న రోడ్లను వారం రోజుల్లో తాత్కాలిక పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వేలేరు – కొత్తకొండ ల మధ్య ఉన్న రోడ్డు ను స్ట్రెంతేనింగ్, వైడెనింగ్ చేయడం తో పాటు కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనాలు సిద్ధం చేయాలని పీఆర్ అధికారులకు సూచించారు. వేలేరు పాఠశాల సమీపంలో ఉన్న డ్రైనేజీ సమస్య ను పరిష్కరించాలన్నారు. అధికారులు మరింత బాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. పని చేసే అధికారులను గౌరవిస్తానని, పేద ప్రజల పట్ల బాధ్యత గా పనిచేసే అధికారులు అంటే తనకు ఎంతో ఇష్టం అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ..పంటలు, రోడ్లు, పశు సంపద నష్టం పై సంబంధిత శాఖల అధికారులు అంచనాలను త్వరగా అందజేయాలన్నారు. పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కు ప్రతిపాదనలు అధికారులు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ధర్మ సాగర్, వేలేరు తహసీల్దార్లు సదానందం, కోమి, ఎంపీడీవోలు అనిల్ కుమార్, లక్ష్మీ ప్రసన్న, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి, సాగునీటిపారుదల, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మైనార్టీ నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

తెలుగు వెలుగు.చీఫ్ బ్యూరో, నవంబర్ 4





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా యూసఫ్ గూడా డివిజన్ లో మైనార్టీ నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలంటే.. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కీలకమని, నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.

# ఆర్యవైశ్యా మహాసభ ఆధ్వర్యంలో.. భద్రకాళి దేవస్థానం కార్తీకమాస వనభోజనాలు



తెలుగు వెలుగు.వరంగల్ నవంబర్ 4



వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, అన్ని విభాగాల ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాలు 16 /11 /25 ఆదివారం రోజున వరంగల్ జిల్లా ప్రతిష్టాత్మకమైన శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రంను అమ్మవారి వద్ద పూజ చేసి వేద బ్రాహ్మణులతో మంత్రాలు చదివించి ఆహ్వాన పత్రాన్ని రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భద్రకాళి అమ్మవారి ప్రధాన అర్చకులు శ్రీ శేషయ్య గారు మంత్రాలతో కుంకుమ పూజలు చేసి ఆహ్వాన పత్రాన్ని రిలీజ్ చేయడం జరిగింది. ఎంతో చరిత్ర కలిగిన ఆర్యవైశ్యులు దానధర్మాలతో ముందుండి చరిత్ర కలిగిన వైశ్యులు అమ్మవారి సన్నిధిలో వనబోజన కార్యక్రమంలో ఏర్పాటు చేసుకోవడం సంతోషిదాయకమని అందరూ పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు అన్నారు ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ, గత కొన్నిసంవత్సరాల నుండి కార్తీక మాసం సందర్భంగా వనభోజనం మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది.ఈసారి వనభోజన కార్యక్రమాలు శ్రీ అమ్మవారి భద్రకాళి దేవస్థానం సన్నిధిలో వేలాది మంది ఆర్యవైశ్యులు పాల్గొని అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు . సుమారు 25 రకాల క్రీడలు మహిళలకు పురుషులకి కపుల్స్ కి వృద్ధులకి పిల్లలకి ఏర్పాటు చేయడం జరిగిందని గెలుపొందిన ప్రతి వారికి బహుమతులు అందజేస్తారని ఉసిరి చెట్టు వద్ద ఒత్తులు కాల్చుకునే విధంగా ఏర్పాటు చేస్తామని,ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఉండబడే వైశ్యులంతా సకుటుంబ సపరివారంగా విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొంది మన భోజన మహోత్సవాన్ని దిగ్విజయం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు రాష్ట్ర కార్యదర్శి వంగవీటి అశోక్ ఉపాధ్యక్షులు ఓలం సదాశివుడు దాచేపల్లి సీతారాం శ్రీరామ్ శ్రీనివాస్ సోమ అశోక్ శ్రీరామ్ రవీందర్ . నాగ బండి శ్రీనివాస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సొల్లేటి కళావతి కార్యదర్శి గార్లపాటి శ్రీలత కోశాధికారి తాటి పెల్లి రాజమణి . ఉపాధ్యక్షురాలు దాచేపల్లి రాణి యువజన విభాగం అధ్యక్షుడు యాద రవికుమార్ సేవాదళ్ అధ్యక్షుడు రఘుబాబు పుల్లూరు. కార్యదర్శి కిషన్ సనిక రమేష్ ఫొటోస్ మండల అధ్యక్షులు ఇమ్మడి . శ్యాంబాబు అనంతుల వీరేందర్. సంఘ నాయకులు తోట పూర్ణచందర్ సదాశివుడు పబ్బతి సత్యనారాయణ . దివ్వెల పూర్ణచందర్ . పళ్ళ పరమేశ్వర్ శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అందని ద్రాక్షలాగా డబుల్ బెడ్ రూం ఇండ్లు!


» తుఫాన్ బాధితులను ఆదుకోవాలి– సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా

తెలుగు వెలుగు.వరంగల్ నవంబర్ 4




వరంగల్ తూర్పు నియోజకవర్గం ఈరోజు సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా నాయుడు పంపు జంక్షన్ గణపతి నగర్ లో ఖిలా వరంగల్ మండల సమితి సమావేశం తాళ్లపల్లి జాన్ పాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డకాడి నుండి పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరిని ద్రాక్ష లాగా ఉన్నాయని గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి దాటవేస్తూ వచ్చాయి అనేక హామీలతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోకుండా కట్టిన డబు బెడ్ రూం ఇండ్లను పంచకపోవడం వల్ల అవి శిధిలావస్థకు వచ్చాయని ఇప్పటికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచకుంటే సిపిఐ పార్టీగా ఉద్యమం చేసి పేద ప్రజలకు పంచుతామని హెచ్చరించారు. సొంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం అని చెప్తున్నా సొంత స్థలం లేనివారికి కూడా ప్రభుత్వమే ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు కట్టించాలని ఇటీవల కురిసిన వర్షాల వల్ల వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక కాలనీలు నీట మునగడం జరిగిందని ముఖ్యంగా వరంగల్ నగరంలో గల మార్కండేయ నగర్, బి ఆర్ నగర్, లెనిన్ నగర్, గణపతి నగర్, మైసయ్య నగర్,ఎస్సార్ నగర్, లక్ష్మీ నగర్, శివనగర్, వంటి ప్రాంతాలను గుర్తించి అండర్ డ్రైనేజ్ ఏర్పాటు చేసి సీసీ రోడ్లను ఏర్పాటు చేసి నీట మునగ కుండా చూడాలని అన్నారు. తక్షణమే ఇంటింటి సర్వే చేసి నీట మునిగిన కుటుంబాలను గుర్తించి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్,సంగీ ఏలేందర్, మండల సహాయ కార్యదర్శి ఓర్సు రాజు మండల కార్యవర్గ సభ్యులు ఎండి అక్బర్ పాషా, సుంకరి భవాని, యాకాంబ్ర చారి, నల్లతీగల కుమార్, జన్ను రాజు గజవెల్లి చిరంజీవి యాకూబ్, ఉప్పుల రవి, రాచర్ల రాజేందర్, వనం సౌందర్య, జెట్టి విజయలక్ష్మి, పద్మ,కుమార్, వేల్పుల బాబు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకై బీసీ సంఘాల వినతి



తెలుగు వెలుగు.చీఫ్ బ్యూరో, నవంబర్ 4

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్, డాక్టర్ విశారదన్ మహరాజ్, రిటైర్డ్ ఐఏఎస్ టి చిరంజీవులు, బాల్రాజ్ గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని , జిల్లా కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వడంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కు విజ్ఞాపన పత్రాన్ని బిసి ఎస్సీ ఎస్టీ జాక్, ఇంటలేక్చువల్ ఫోరం, బిసి జాక్, అన్ని కుల సంఘాల నాయకులతో కలిసి ఇచ్చారు.42 శాతం రిజర్వేషన్ బిల్లుని కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు వారి వారి ఎంపీల తో పార్లమెంటు లో బిల్లును పెట్టే విధంగా పోరాటం చేయాలని,ఈ బిల్లును 9 వ షెడ్యుల్ లో చేర్చి ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని, అన్ని పార్టీలలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు అందరూ కూడా ఒకే తాటిపైకి విచ్చేసి చాలా రోజుల నుండి అణగారిపోతున్న బీసీల భవిష్యత్తు కొరకు, భవిష్యత్తు తరాల పిల్లల కొరకు విద్యా, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం మీటింగ్ పెట్టి అందరిని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని,అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి కూడా వారు కోరుకున్నట్లు దేశంలోని ప్రజలు ఎవరు డిమాండ్ చేయనప్పటికీ అగ్రవర్ణాల కొరకు 10 శాతం రిజర్వేషన్ ఎలా తెచ్చారో అదే విధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ కూడా చట్టం చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్పించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య, బిసి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్,బిసి జాక్ కన్వీనర్ తిరునహరి శేషు,బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కే.వీరస్వామి, రిటైర్డ్ ప్రొఫెసర్ సారంగపాణి, భారత మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన సదా లక్ష్మీ, ఇంటలెక్చువల్ ఫోరం నుండి దేవిక, తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గైనీ రవీందర్, బిసి, ఎస్సీ, ఎస్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ మేకల సుమన్, కోఆర్డినేటర్ పొదిల సాయిబాబా, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బుర్ర దామోదర్ గౌడ్, బిసి, ఎస్సీ, ఎస్టీ జాక్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కోల రమేష్, గూగులోత్ రాజన్న నాయక్, సిపిఐ జిల్లా నాయకులు యేషబోయిన శ్రీనివాస్, ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు కళ్యాణ్, జాక్ సభ్యులు నాగరాజు, రత్నాకర్, ఏసోబు,ఎల్లా స్వామి,ప్రవీణ్, జైపాల్, ప్రతాప్, నాగరాజ్, కే విక్రమ్ రాంబాబు తిరుపతి రవి,రాజు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్లు, నేతలు

» కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవని యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించండి
» దుకాణ సముదాయాల్ని తిరుగుతూ.. కరపత్రాలు పంచుతూ.. కాంగ్రెస్ గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ఇంటింటి ప్రచారం నిర్వహించిన కార్పొరేటర్లు

తెలుగు వెలుగు.చీఫ్ బ్యూరో, నవంబర్ 4





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ.. మంగళవారం రైమత్ నగర్, బోరబండ, బంజారా నగర్ ప్రాంతాలలో సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ల తో కలిసి హనుమకొండ జిఎండబ్ల్యూసి కార్పొరేటర్లు 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా.., వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు రైమత్ నగర్, బోరబండ, బంజారా నగర్ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం చేస్తున్న కాజీపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు తో పాటు 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ ఆరూరి సాంబయ్య, మైనార్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్, సయ్యద్ ఆసిఫ్, యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శ్వేతా గోవిందా, వరంగల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ ప్రణయ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456